



Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం


http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 95 | శనివారం 06 సెప్టెంబర్ 2025 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi



## పెట్టుబడుల రాకకు
# కేంద్రం మద్దతు

**- నిరంతర సహకారం.. మార్గదర్శనం అవసరం**

**- ప్రధాని మోడీకి రాష్ట్ర మంత్రి లోకేష్ వినతి**

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 05

ఆంధ్రప్రదేశ్‌లో వివిధ రంగాల్లో పెట్టుబడులు ఆకర్షించేందుకు, పరిశ్రమలు నెలకొల్పేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇవ్వాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా శుక్రవారం నాడు ప్రధానితో ఆయన భేటీ అయ్యారు. యోగాంధ్ర నిర్వహణపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను ఈ సందర్భంగా ప్రధానికి లోకేష్ అందజేశారు. రాష్ట్రానికి సెమీ కండక్టర్ యూనిట్ మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర పారిశ్రామిక వద్ధికి ఇదొక మలుపుగా నిలుస్తుందని లోకేష్ అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు, అభివృద్ధి కార్యాక్రమాలను చేపట్టేందుకు కేంద్రం నిరంతర సహకారాన్ని, మారదర్శకాన్ని అందించాలని ప్రధానిని కోరారు.

- మిగతా 2లో..



## తురకపాలెం మరణాలపై
# లోతైన అధ్యయనం

**- చంద్రబాబు ఆదేశం**

అమరావతి - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 05

గుంటూరు జిల్లా తురకపాలెంలో సంభవిస్తున్న మరణాలపై లోతైన అధ్యయనం చేయాలని వైద్యారోగ్యశాఖాధికారులను సిఎం చంద్రబాబునాయుడు ఆదేశించారు. అధికార యంత్రాంగం ప్రజల్లో నమ్మకాన్ని పెంచాల్సిన బాధ్యత వైద్యాధికారులదేనని సిఎం స్పష్టం చేశారు. ఈ అంశాన్ని హెల్త్ ఎమర్జెన్సీగా పరిగణించాలన్నారు. వరుస మరణాలు, అంతుచిక్కని వ్యాధి, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై శుక్రవారం క్యాంపు కార్యాలయంలో వైద్యారోగ్యశాఖాధికారులతో సిఎం సమీక్ష నిర్వహించారు.. జూలై, ఆగస్టు నెలల్లో ఈ గ్రామం నుంచి 20 మంది చనిపోయేందుకు కారణాలపై

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## అమెరికా ఒత్తిడిని
# పట్టించుకోం..

- రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తాం
- తేల్చి చెప్పిన నిర్మలా సీతారామన్
- రష్యా నుంచి చమురు కొనుగోలు కొనసాగిస్తామని స్పష్టం చేసిన కేంద్రం
- దేశ ప్రయోజనాలకు అనుగుణంగానే తమ నిర్ణయాలు ఉంటాయన్న నిర్మలా సీతారామన్
- ధర, రవాణా సౌకర్యాలే మాకు ముఖ్యమని వెల్లడి
- ఓ ప్రైవేట్ టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు
- రష్యా నుంచి చమురు కొంటున్నందుకు భారత్‌పై అమెరికా 50 శాతం సుంకం విధింపు
- ఆగస్టు 27 నుంచే అమల్లోకి వచ్చిన ట్రంప్ ఆంక్షలు



న్యూఢిల్లీ - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 05

రష్యా నుంచి చమురు కొనుగోలు విషయంలో అమెరికా నుంచి వస్తున్న ఒత్తిళ్లకు భారత్ తలొగ్గే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం స్పష్టం చేశారు. కేవలం దేశ ప్రయోజనాలను, అవసరాలను దృష్టిలో ఉంచుకునే తమ నిర్ణయాలు ఉంటాయని

- మిగతా 2లో..

# ట్రంప్ టారిఫ్‌లపై చర్చించనున్న బ్రిక్స్ సదస్సు

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 05


అమెరికా విధించిన టారిఫ్‌లపై చర్చిం చేందుకు బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డసిల్వా ఏర్పాటు చేసిన బ్రిక్స్ దేశాల వర్చువల్ సదస్సులో భారత్ తరపున విదేశాంగమంత్రి జై శంకర్ పాల్గొంటారు. ఈ మేరకు విదేశాంగ శాఖ ఒక ప్రకటన చేసింది. 11దేశాలు గల బ్రిక్స్‌గ్రూపులో ఎన్ని దేశాలు, ఏ స్థాయిలో ఈ సదస్సులో పాల్గొంటున్నాయో ఇంకా బ్రెజిల్ అధికారులు స్పష్టం చేయలేదు. ఆగస్టు 6న అమెరికా టారిఫ్‌లు విధించిన వెంటనే లాలూ ప్రధాని మోడీకి ఫోన్ చేసి మాట్లాడారు. ఈ విషయమై ఉమ్మడి ప్రణాళికను రూపొందించేందుకు గానూ బ్రిక్స్ సభ్య దేశాలతో మాట్లాడతానని, వారి మద్దతు కోరతానని చెప్పారు. ఈ సదస్సులో పుతిన్



పాల్గొంటారని శుక్రవారం క్రెమ్లిన్ ప్రతినిధి స్పష్టం చేశారు. సోమవారం (8వ తేదీ) జరిగే ఈ సదస్సుకు నిర్దిష్ట ఎజెండాను ఇంకా బ్రెజిల్ ప్రకటించలేదు. అంతర్జాతీయ వాణిజ్యంపై అమెరికా టారిఫ్‌ల ప్రభావం, ఏకపక్ష ఆర్థిక చర్యల ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు గానూ బహుళపక్షవాదాన్ని బలోపేతం చేయడానికి చర్యలు ఎజెండాలో వుంటాయని స్థానిక మీడియా తెలిపింది.

## నాకు స్వార్థం ఉంది.. నేను రెండోసారి
# ముఖ్యమంత్రి కావాలనుకుంటున్నా!

- గురుపూజోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని విమర్శ
- విద్యాశాఖలో సంస్కరణలు తీసుకు రావాల్సిన అవసరం ఉందని వ్యాఖ్య



హైదరాబాద్ - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 05

"నాకు స్వార్థం ఉంది. ఉపాధ్యాయులు బాగా పనిచేస్తే నేను కూడా రెండోసారి ముఖ్యమంత్రి కావాలని అనుకుంటున్నాను. అలాగని 'నేను ఫామ్ హౌస్‌లో పడుకుంటాను... మళ్లీ ముఖ్యమంత్రిగా చేయండి' అని నేను అడగడం లేదు. మీతో పాటే నేను కూడా కష్టపడతాను" అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్పకళా వేదికలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని విమర్శించారు. గత ప్రభుత్వంలో నూతన నియామకాలు లేవని ఆరోపించారు. గొప్ప చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయం మూతపడే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. గురుపూజోత్సవానికి రావడం చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి

- మిగతా 2లో..



## ఆస్తులను పప్పుబెల్లాల్లా
# అమ్ముతున్నారు

**- మాజీ సిఎం వైఎస్ జగన్**

అమరావతి - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 05

సంపద సృష్టిస్తానని ఎన్నికల ముందు కల్లబల్లి కబుర్లు చెప్పి అధికారంలో రాగానే ఆస్తులన్నీ పప్పుబెల్లాల్లా అమ్ముతున్నారని మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. ఈమేరకు సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో శుక్రవారం చేసిన పోస్టులో ప్రజల కోసం కాకుండా దోపిడీ కోసం నిర్ణయాలు చేస్తున్నారని పేర్కొన్నారు. 1923 నుండి 2019 వరకూ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలల సంఖ్య 12 అని, వైసిపి అధికారంలోకి వచ్చాక 17 కళాశాలలు మొదలుపెడితే ఐదు పూర్తయి

- మిగతా 2లో..

# విద్యార్థుల బాధ్యత గురువులదే

- భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలి
- ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆశలను తీరుస్తాం
- ఉపాధ్యాయ దినోత్సవంలో సిఎం చంద్రబాబు నాయుడు




అమరావతి - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 05

విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఉపాధ్యాయుల బాగోగులు చూసుకునే బాధ్యత తనదే అని చెప్పారు. విజయవాడలోని ఎ కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. తల్లిదండ్రుల తరువాత గౌరవించే స్థానం ఉపాధ్యాయులదేనని చెప్పారు. ప్రతి ఒక్కరిలోనూ నైపుణ్యం ఉంటుందని, దానిని బయటకు తీసే వ్యక్తి గురువులేనని చెప్పారు. పిల్లలకు ఆస్తుల కంటే చదువును ఇస్తేనే వారు ఊహించనంత ఎత్తుకు ఎదుగుతారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో తాను తొలిసారి ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో చుక్కా రామయ్య వద్ద శిక్షణ తీసుకున్న విద్యార్థులు ఐఐటీల్లో సీట్లు సాధించేవారని తెలిపారు. 10వేల మందికి పరీక్ష నిర్వహించి, కేవలం వందమందినే ఎంపిక చేసుకునేవారని వివరించారు. రామయ్య వద్ద సీటు ఇప్పించాలని తన వద్దకు చాలామంది వచ్చారని, తాను కోరినా ఆయన ఇచ్చేవారు కాదని అన్నారు. ఆ తరువాత ఐఐటి అడ్మిషన్లపై దృష్టి సారించామని, ప్రస్తుతం రాష్ట్రానికి చెందిన విద్యార్థులే 20శాతం మంది సీట్లు పొందుతున్నారని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు తాను నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తున్నానని, ఈ ప్రయత్నాలకు ఉపాధ్యాయుల సహకారం అవసరమని చెప్పారు. విద్యాశాఖను ఏమాత్రం నిర్లక్ష్యం చేయనని చెప్పారు. సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ వంటి పేర్లతో రాజకీయాలకు అతీతంగా వ్యవస్థను తీర్చిదిద్దడం

- మిగతా 2లో..



## ప్రభుత్వం
# ఏం చేస్తోంది?

**- తురకపాలెంలో మరణాలపై షర్మిల ప్రశ్న**

అమరావతి - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 05

కూటమి ప్రభుత్వ వైఫల్యానికి తురకపాలెం మరణాలు నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వై.ఎస్ షర్మిల తెలిపారు. గత 5 నెలలుగా మరణాలు సంభవిస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఇప్పటి వరకూ 35 మంది మరణిస్తే కారణాలు అన్వేషించి అరికట్టకపోవడం

- మిగతా 2లో..

## అమెరికా ఒత్తిడిని

# పట్టించుకోం..

(మొదటిపేజీ తరువాయి)

ఆమె తేల్చిచెప్పారు. రష్యా నుంచి చమురు కొనుగోలును కొనసాగిస్తామని కుండబద్దలు కొట్టారు. ఒక ప్రైవేట్ టీవీ ఛానల్‌తో మాట్లాడుతూ, "విషయం రష్యా చమురు అయినా, మరేదైనా సరే మాకు ఏది అనుకూలంగా ఉంటే ఆ నిర్ణయమే తీసుకుంటాం. ముఖ్యంగా ధర, రవాణా వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటాం. విదేశీ మారక ద్రవ్యం భారీగా ముడిపడి ఉన్న చమురును ఎక్కడి నుంచి కొనాలనేది పూర్తిగా మా అవసరాలపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి, మేము నిస్సందేహంగా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తాం" అని ఆమె వివరించారు. దేశ దిగుమతుల బిల్లులో అత్యధిక వాటా ముడి చమురుదేనని ఆమె మరోసారి గుర్తుచేశారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడం ద్వారా ఉక్రెయిన్ యుద్ధానికి భారత్ పరోక్ష ఆర్థిక సాయం అందిస్తోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆగస్టు 27 నుంచి భారత్‌పై మొత్తం 50 శాతం దిగుమతి సుంకాన్ని ఆయన విధించారు. ఈ పరిణామాల నేపథ్యంలో నిర్మలా సీతారామన్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## నాకు స్వార్థం ఉంది.. నేను రెండోసారి ముఖ్యమంత్రి కావాలనుకుంటున్నా!

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని, విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నామని అన్నారు. విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు బోధిస్తున్నట్లు చెప్పారు. ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్ల కంటే నాణ్యమైన విద్యను అందిస్తామని అందరం ప్రతిజ్ఞ చేద్దామని అన్నారు. ప్రతి సంవత్సరం 200 మంది ఉపాధ్యాయులను విదేశాలకు పంపించి అక్కడి విద్యా విధానాన్ని అధ్యయనం చేసేలా ప్రోత్సహిద్దామని ఆయన అన్నారు. ఢిల్లీలో కేజ్రీవాల్ రెండోసారి అధికారంలోకి రావడానికి ఆయన చేసిన విద్యాభివృద్ధే కారణమని వ్యాఖ్యానించారు. నేను కూడా విద్యాభివృద్ధి కోసం ఉపాధ్యాయులు ఎక్కడకు రమ్మంటే అక్కడకు వస్తానని హామీ ఇచ్చారు. మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలని ముఖ్యమంత్రి అన్నారు. చాలాచోట్ల కేజీ టు పీజీ ఉచిత విద్య అందడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయులు క్రియాశీలక పాత్ర పోషించారని కొనియాడారు. ప్రతి గ్రామానికి జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులే అన్నారు. జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించేలా చేశారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని తాను ఈ స్థాయికి వచ్చానని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. గతంలో గురుపూజోత్సవం జరిగిందా? అందులో ముఖ్యమంత్రి పాల్గొన్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణ పునర్నిర్మాణంలో ఉపాధ్యాయుల సహకారం కావాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలని సూచించారు. ప్రైవేటు స్కూళ్ల టీచర్ల కంటే ప్రభుత్వ టీచర్లకు నైపుణ్యం ఎక్కువ అని వ్యాఖ్యానించారు. విద్యాశాఖను తీసుకోవద్దని, ఆ శాఖ వివాదాస్పదం అని తనకు సూచించినా, తానే స్వయంగా ఆ శాఖను తన వద్ద ఉంచుకున్నట్లు చెప్పారు.

## పెట్టుబడుల రాకకు

# కేంద్రం మద్దతు

(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా రాష్ట్రంలో వివిధ రంగాల్లో పురోగతిని ప్రధానికి లోకేష్ తెలియజేశారు. ప్రధానంగా రాష్ట్ర విద్యా ప్రమాణాల మెరుగుదలకు అనేక సంస్కరణలు అమల్జేస్తున్నామని తెలిపారు. ఉన్నత విద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కేంద్రం నుంచి మరింత సహకారం, మార్గదర్శనం కావాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 15 నెలలుగా కేంద్ర సహకారంతో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని అన్నారు. 'వికసిత్ భారత్ %-% 2047'లో ఆంధ్రప్రదేశ్ భాగస్వామి అవుతుందన్నారు. వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) 2.0 సంస్కరణలతో పేద, మధ్య తరగతి ప్రజలకు భారీ ఉపశమనం కలిగించారని, ఇందుకు ప్రత్యేక కృతజ్ఞతలు అని లోకేష్ అన్నారు. జిఎస్‌టి సంస్కరణలు ఎంఎస్‌ఎంఇలు, చిన్న వ్యాపారాలకు మరింత ఊతమిస్తాయన్నారు. లోకేష్ అభ్యర్థనలపై ప్రధాని మోడీ స్పందిస్తూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అన్నివిధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## తురకపాలెం మరణాలపై

# లోతైన అధ్యయనం

(మొదటిపేజీ తరువాయి)

తొలుత దృష్టిపెట్టాలని సిఎం పేర్కొన్నారు. ఇందుకోసం ఈనెల 6,7 తేదీల్లో ప్రత్యేక వైద్య బృందాలు తురకపాలెం పంపించి, గ్రామంలోని అందరికీ నిర్ధేశిత 42 వైద్య పరీక్షలు నిర్వహించి ఈనెల 8 కల్లా ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్‌ను సిద్ధం చేయాలని సిఎం అధికారులను సిఎం ఆదేశించారు. ఎయిమ్స్‌తో సహా కేంద్ర వైద్యబృందాల సహాయం తీసుకోవడంతో పాటు అవసరమైతే అంతర్జాతీయ వైద్యుల సహాయం తీసుకోవాలని సిఎం అధికారులకు మార్గనిర్ధేశనం చేశారు.

**"మెలియోయిడోసిస్"లక్షణాలు : వైద్యాధికారులు**

తురకపాలెంలోని కేసులను పరిశీలిస్తే "మెలియోయిడోసిస్" లక్షణాలు ఉన్నట్లు వైద్యాధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.బ్లడ్ శాంపిల్స్ ల్యాబ్‌లకు పంపడంజరిగిందని, 72 గంటల్లో రిపోర్టులు వస్తాయని సిఎం చంద్రబాబుకు వైద్యాధికారులు తెలిపారు. పశుపోషణపైన ఎక్కువమంది ఆధారపడడంతో పశువుల నుంచి ఏమైనా బాక్టీరియా వ్యాప్తి చెందవచ్చనే కోణంలోనూ పరిశీలన జరుపుతున్నామన్నారు. తురకపాలెంలో డయాబెటీస్, హైపర్ టెన్షన్, కార్డియాక్, బ్రెయిన్‌స్ట్రోక్ వంటి వ్యాధులు ఎక్కువగా ఉన్నాయని, అదే విధంగా అక్కడ ఆల్కహాల్ వినియోగం అధికంగా ఉందని అధికారులు సిఎంకు వివరించారు.

## ప్రభుత్వం ఏం చేస్తోంది?

(మొదటిపేజీ తరువాయి)

సిగ్గు చేటని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంతుచిక్కని వ్యాధికి ఇంకా ఎంత మంది బలి కావాలని గ్రామస్తులు భయాందోళనలకు గురువుతున్నారని చెప్పారు. ప్రజలు ప్రాణ భయంతో విలవిల్లాడుతుంటే మహమ్మరిని అదుపు చేయకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి కమిటీని వేయాలని, గ్రామంలోని ప్రతి ఒక్కరికీ అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, పరిస్థితి అదుపులోకి వచ్చే వరకూ ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సకాలంలో స్పందించని కారణంగా ఇప్పటి వరకూ జరిగిన మరణాలకు బాధ్యత వహించి బాధిత కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం అందించాలని కోరారు.

# వైద్యులు లేక..... వైద్యం అందక....!

- సమయపాలన పాటించని డాక్టర్లు, సిబ్బంది
- రోగుల తీవ్ర పాట్లు....
- ఇది అనంతపురం సి.డి ఆసుపత్రి తీరు






**అనంతపురం వైద్యం –సూర్య వాస్తవం, సెప్టెంబర్ 5:** అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజలకు వైద్య సేవలు అందకపోవడంతో విలవిలలాడిపోతున్నారు. సరైన సిబ్బంది లేకపోవడం... వైద్యులు విధులకు హాజరు కాకపోవడం... వైద్యులు వచ్చిన కేటాయించిన సమయంలో విధులు నిర్వహించకపోవడం వంటి కారణాలు చేత రోగులు, ముఖ్యంగా పేదలు ఇబ్బందులు పడుతున్నారు. మరికొందరు అయితే సకాలంలో వైద్యం అందక ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో డ్యూటీలో ఉండాల్సిన డాక్టర్లు అందుబాటులో ఉండరు దీంతో వైద్య సేవలు పొందడానికి వచ్చినవారు డాక్టర్లు లేక తిరిగి వెళ్లాల్సి వస్తుంది లేదా ప్రైవేటు ఆసుపత్రులపై ఆధారపడాల్సి వస్తుంది. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లడం వల్ల పేదలకు ఆర్థిక భారం పెరుగుతుంది.

**డాక్టర్లు దుమ్మా**

అనంతపురం సి.డి ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వైద్య చికిత్సల కోసం ప్రభుత్వాస్పత్రికి వస్తే అక్కడ డాక్టర్లు విధులకు దుమ్మా కొట్టడంతో చేసేది లేక రోగులు వెనుదిరిగి పోవాల్సి వచ్చింది. డాక్టర్లు సరైన సమయ పాలన పాటించడం లేదని రోగులు చెపుతున్నారు శుక్రవారం నాడు 12 గంటలైన ఒక్క డాక్టర్ కూడా లేరని వారు వాపోయారు.డాక్టర్లు సొంత క్లీనిక్‌లకే ప్రాధాన్యత ఇస్తున్నారని రోగులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




# విద్యార్థుల బాధ్యత గురువులదే

(మొదటిపేజీ తరువాయి)

శుభపరిణామని తెలిపారు. టీచర్లు ఐటి నాలెడ్జ్ కూడా పెంచుకొని టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని చెప్పారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉద్యోగస్తులను ఇబ్బంది పెట్టలేదని, ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రభుత్వం నుంచి ఆశిస్తున్న అంశాలను రానున్న రోజుల్లో అందించే బాధ్యత తీసుకుంటానని చెప్పారు.

**ఈ నెలలోనే కొత్త టీచర్లు : లోకేష్**

మెగా డిఎస్‌సి ద్వారా 16,347 మంది ఉపాధ్యాయులు ఈ నెలలోనే పాఠశాలల్లో బోధనకు వస్తారని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చెప్పారు. 13 డిఎస్‌సిల ద్వారా 1.80 లక్షల మంది ఉపాధ్యాయులను చంద్రబాబు హయాంలో నియమించారని తెలిపారు. గడిచిన ఏడాదిలో అందరితో చర్చించి విద్యాశాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. ఈ సంస్కరణలు పూర్తయ్యాయని, రానున్న నాలుగేళ్లల్లో ఇక ఉండవని అన్నారు. దేశంలో ప్రభుత్వ విద్య గురించి మాట్లాడితే ఎపి గురించి మాట్లాడాలని, అందరం కలిసికట్టుగా ఎపి మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌ను సాకారం చేద్దామని పిలుపునిచ్చారు. ఆంధ్ర మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ (లీప్) మోడల్‌ను పకడ్బందీగా అమలుచేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 9,600 ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాని చెప్పారు. ఉపాధ్యాయుల బదిలీ చట్టాన్ని పారదర్శకంగా అమలు చేశామని తెలిపారు. అంతకుముందు పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, డైరెక్టర్ విజయరామరాజు ప్రసంగించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు చంద్రబాబు నాయుడు అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, విజయవాడ ఎంపి కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, బొండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహనరావు, కొలికపూడి శ్రీనివాస్, విద్య, మౌలిక సదుపాయాల చైర్మన్ రాజశేఖర్, గ్రంథాలయ పరిషత్ చైర్మన్ జి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తులను పప్పుబెల్లాల్లా

# అమ్ముతున్నారు

(మొదటిపేజీ తరువాయి)

క్లాసులు కూడా ప్రారంభం అయ్యాయని వివరించారు. ఆ పనిచేయకుండా కాలేజీలు వచ్చిన తరువాత భూములు రేట్లు పెరగడంతో వాటిని కాజేసేందుకు కుట్ర చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో 2360 ఎంబిబిఎస్ సీట్లు ఉంటే వైసిపి హయాంలో వాటిని 4910 సీట్లకు పెంచే పనిచేశామని పేర్కొన్నారు. ప్రతి జిల్లాల్లో వైద్య ఆరోగ్య రంగంలో ప్రైవేటు ఆస్పత్రులకు ధీటుగా ప్రభుత్వ రంగం కూడా ఉండాలని, అప్పుడే నాణ్యమైన వైద్యం అందుతుందని తెలిపారు. ప్రజా సంక్షేమం పట్టించుకోకుండా కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పేదవాళ్ల ఆరోగ్య భద్రతను ప్రమాదంలో పడేశారని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ బాధ్యత నుండి తప్పుకుని ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడం ఘనకార్యంగా చెప్పుకోవడం సరికాదని తెలిపారు. ఆరోగ్యశ్రీకి రూ.3600 కోట్లు కట్టడానికే ఇబ్బంది పడుతూ రేపు ఇన్సూరెన్స్ ప్రీమియం పేరుతో రూ.5 వేల కోట్లు ఎక్కడ నుండి తెచ్చి కడతారని ప్రశ్నించారు. బాధ్యతగా ప్రభుత్వం చేసిన పనికి, ప్రైవేటు కంపెనీలు చేసే పనికి తేడా ఉంటుందని వివరించారు. కోవిడ్ సమయంలో అన్ని కంపెనీలు చేతులు ఎత్తేస్తే ప్రభుత్వమే ఆరోగ్యశ్రీ కింద చికిత్సలు అందించిందని వివరించారు.

## బీసీ సంక్షేమ శాఖకు స్కోచ్ అవార్డ్

### - మంత్రి సవిత



**అమరావతి – సూర్య వాస్తవం, సెప్టెంబర్ 05**

బిసి సంక్షేమ శాఖకు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డ్ లభించినట్లు ఆ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే నిరుద్యోగ బిసి యువతకు ఉచిత శిక్షణ అందజేసినందుకు 2025 సంవత్సరానికి ఈ అవార్డు అభిచిందని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డిఎస్సి, సివిల్స్, ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువతకు ఉచిత శిక్షణ అందజేస్తున్నట్లు చెప్పారు. మెగా డిఎస్సిలో అత్యధిక పోస్టులు బిసి యువత సాధించాలనే లక్ష్యంతో బిసి స్టడీ సర్కిళ్లు అన్ని జిల్లా కేంద్రాల్లోనూ ఉచిత కోచింగ్ సెంటర్లు ప్రారంభించి 1,674 మందికి శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు. శిక్షణ పొందుతున్న వారికి నెలకు రూ.1,500 స్టయిఫండ్, పుస్తకాల కొనుగోలుకు మరో రూ.1,000 అందజేస్తున్నట్లు చెప్పారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో మొత్తం 6,470 మందికి బిసి స్టడీ సర్కిళ్ల ద్వారా మెగా డిఎస్సికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. బిసి సంక్షేమ శాఖ ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డుకు ఎంపిక కావడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తం చేశారు. ఉచిత శిక్షణతో ఎందరో బిసి యువత ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడ్డారని పేర్కొన్నారు.

## రూ.791 కోట్లతో సీవరేజ్

# ట్రీట్‌మెంట్ ప్లాంట్లు

### - అమరావతిలో 12 జోన్లలో టెండర్లు పిలిచిన ఎడిసిఎల్

**అమరావతి – సూర్య వాస్తవం, సెప్టెంబర్ 05**



రాజధాని అమరావతి నగర నిర్మాణంలో కీలకమైన సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణానికి కార్యాచరణ రూపొందించారు. మొత్తం 12 జోన్లలో సుమారు రూ.791 కోట్లతో నిర్మించబోయే ప్లాంట్లకు సంబంధించి అమరావతి డెవలప్ మెంట్ కార్పొరేషన్ (ఎడిసిఎల్) టెండర్లను ఆహ్వానించింది. 2019లో దీనికి సంబంధించిన పనులు నిలిచిపోయాయి. 2024లో టిడిపి ప్రభుత్వం రావడంతో మరలా ఇప్పుడు పనులు వేగవంతం చేశారు. మరోవైపు ట్రంక్ ఇన్‌ఫ్రా పనులు చేయాల్సి ఉండటంతో భవిష్యత్‌లో ఇబ్బంది రాకుండా ముందుగానే ఎస్‌టిపిలు నిర్మించాలని నిర్ణయించారు. దీనికితోడు పేదల గృహ నిర్మాణం కూడా దాదాపు పూర్తవడంతో వాటి వినియోగం కూడా పెరిగింది. అక్కడ ఉత్పత్తయ్యే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీని ట్రీట్‌మెంట్ చేయాల్సి ఉంది. ఇప్పుడు ఆ పనులు చేయకపోతే త్వరలో చేపట్టే విలువైన పనులకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉంది. మొత్తం రాజధాని నగరం సమగ్ర ప్రణాళికలో ఉండటంతోపాటు ప్రపంచబ్యాంకు రుణం కూడా తీసుకోవడంతో వారి నిబంధనల ప్రకారమూ కొన్ని పనులు పూర్తి చేయాల్సి ఉంటుంది. దీంతో ఎస్‌టిపిలు పూర్తి చేసేందుకు సిద్ధమయ్యారు. దీనిలో భాగంగా 4,7,9,10 జోన్లలో రూ.290 కోట్లు, 12,3,5,6 జోన్లలో రూ.262 కోట్లు, 12, 12ఎ జోన్లలో రూ.207 కోట్లతో ఎస్‌టిపిలు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి టెండర్లను ఆహ్వానించారు. ఈనెల 25 టెండర్ల దాఖలుకు ఆఖరి తేదీగా నిర్ధారించారు.

## యూరియా పంపిణీపై దృష్టి సారించండి

### - కలెక్టర్లకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం

**అమరావతి – సూర్య వాస్తవం, సెప్టెంబర్ 05**

యూరియా పంపిణీపై ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అధికారిక లెక్కలు, గ్రౌండ్ లెవల్ నిల్వల్లో తేడా లేకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయం నుంచి శుక్రవారం కృష్ణ, ఎన్‌టిఆర్, శ్రీకాకుళం, బాపట్ల, విజయనగరం, కడప, ఏలూరు, శ్రీసత్యసాయి జిల్లాల కలెక్టర్లతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కృష్ణ, బాపట్ల, కడప జిల్లాల్లో సమస్యలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో కలెక్టర్లు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు. డిమాండ్ ఉన్న ప్రాంతాలకు యూరియా సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, రవాణా ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని మంత్రి తెలిపారు. రబీ సీజన్ కోసం 9.5లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను ఇప్పటికే రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని,ఈ నేపథ్యంలో రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## సంపాదకీయం

# కర్మ రిటర్న్స్...



రాజకీయాలు చేయవచ్చు కానీ.. ప్రత్యర్థి పార్టీలు లేకుండా చేయాలని.. వాటిని నిర్వీర్యం చేయాలన్న ప్రయత్నం అత్యంత ప్రమాదకరం. అది వికటిస్తే ఏ స్థాయిలో ఉంటుందో ఇప్పుడు తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కు తెలుస్తోంది. సొంత కుమార్తె కవిత ఆరోపణలతో కెసిఆర్ పార్టీ ఇప్పుడు సతమతం అవుతోంది. ఆ పార్టీ అసలు తెలంగాణలో నిలబడుతుందా? లేదా? అన్న అనుమానం కలుగుతోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గౌరవప్రదమైన సీట్లను సాధించింది కేసీఆర్ పార్టీ. కానీ అక్కడకు ఎనిమిది నెలల వ్యవధిలోనే జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఒక్క సీటు కూడా దక్కలేదు. ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు పుణ్యమా అని ఆ పార్టీలో ప్రకంపనలు రేగుతున్నాయి. ఒకవైపు పార్టీ పతనం అవుతుండగా.. మరోవైపు ఆ కుటుంబం సైతం ప్రజల్లో చులకన అవుతోంది. అయితే ఈ విషయంలో కెసిఆర్ మాదిరిగానే జగన్ పరిస్థితి ఉంది. తెలంగాణలో తెలుగుదేశం పార్టీకనుమరుగైతే తప్ప తన పార్టీ బతకదని కెసిఆర్ కు తెలుసు. పోనీ తన మాటను గౌరవించి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నైనా గౌరవంతో చూశారా అంటే అది లేదు. ఆ పార్టీని ఎంత దెబ్బతీయాలో అంతలా తీశారు. కాంగ్రెస్ పార్టీ నేతలతోనే కాంగ్రెస్కు వెన్నుపోటు పొడిపించిన ఘనత కూడా కెసిఆర్ కే దక్కుతుంది. అందుకే కర్మఫలం అనేది ఎవ్వరికీ విడిచిపెట్టదు. ఇప్పుడు కెసిఆర్ కు జరుగుతోంది అదే. ముందు ఆ పార్టీ బతుకుతుందా? లేదా? అన్నది చూడాలి. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సైతం తెలుగుదేశం పార్టీని పూర్తిగా నాశనం చేయాలని చూశారు. ఆ పార్టీని దారుణంగా దెబ్బతీయాలని ఆయన చేయని ప్రయత్నం అంటూ లేదు. చివరకు ఎన్టీఆర్ కూతురు, చంద్రబాబు సతీమణి భువనేశ్వరి ని నిండు సభలో అవమానించారు. తన సహచరులు దారుణ వ్యాఖ్యలు చేస్తుంటే అడ్డుకునే ప్రయత్నం కూడా చేయలేదు. అంతటితో ఆగకుండా చంద్రబాబును జైల్లో పెట్టించారు. అప్పటి కొందరు కేంద్ర పెద్దల సాయంతో తెలుగుదేశం పార్టీ లేకుండా చేయడానికి పన్నాగం పన్నారు. అయితే ఆయన ఒకటి తలిస్తే.. ప్రజలు ఒకటి తలచినట్టు.. తెలుగుదేశం పార్టీకి విజయం అందించి. జగన్మోహన్ రెడ్డి పన్నాగాన్ని తిప్పికొట్టారు ప్రజలు. అయితే ఇప్పుడు కర్మఫలం జగన్మోహన్ రెడ్డికి సైతం విడిచిపెట్టడం లేదు. ఏ పార్టీని నాశనం చేయాలని చూశారో.. ఏ కూటమి పార్టీలను తక్కువ చేసి మాట్లాడారో.. మీరు నా వెంట్రుక కూడా పీకలేరు అన్నారో.. ఇప్పుడు అదే జరిగింది. కర్మఫలం అనేది జగన్మోహన్ రెడ్డికి వెంటాడడం ప్రారంభించింది. తెలంగాణలో కేసీఆర్‌కు కాలేశ్వరం ప్రాజెక్ట్.. ఏపీలో జగన్మోహన్ రెడ్డికి మద్యం కుంభకోణం.. ఈ రెండు ఇప్పుడు వెంటాడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుతో కాసులు కొల్లగొట్టారు నాటి పాలకులు. మద్యం కుంభకోణంలో 18 వేల కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయాన్ని పక్కకు తప్పించారు. అందుకే ఇప్పుడు ఏ పార్టీలు నిర్వీర్యం కావాలని కోరుకున్నారో.. ఇప్పుడు అదే పార్టీలు కర్మఫలం రూపంలో వెంటాడుతున్నాయి. కర్మ ఫలం అంటే ఇప్పుడు సరికొత్త నిర్వచనం గా కెసిఆర్, జగన్మోహన్ రెడ్డిలను చూపిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ ప్రాంతీయ పార్టీల జోలికి పెద్దగా వెళ్లదు. తమ పార్టీలో విలీనం చేసుకునేందుకు ప్రయత్నించదు. అవసరమైన సమయంలో ప్రాంతీయ పార్టీలకు చెందిన రాజ్యసభ సభ్యులను తమ పార్టీకి చేర్చుకుంటుంది కానీ, దేశంలో ప్రాంతీయ పార్టీలను తనలో విలీనం చేసుకునే ప్రయత్నం చేయదు. ఎందుకంటే బలంగా ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆ రాష్ట్రాల్లో ఎక్కువ శాతం ఓట్లు కలిగి ఉంటాయి. జాతీయ పార్టీలకు మించి ప్రాంతీయ పార్టీలకు ఓటు బ్యాంకు ఎక్కువగా ఉంటుంది. అందుకే వాటిని భయపెట్టో, బతిమాలో తమకు మద్దతును తెచ్చుకునే ప్రయత్నం చేస్తుంది తప్ప విలీనం అన్న ప్రశ్నే ఉత్పన్నం కాదన్నది ఇప్పటి వరకూ జరిగిన రాజకీయ పరిణామాలు చూసిన వారికి ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది... మహారాష్ట్రలో కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలైన ఈడీ, సీబీఐ వంటి సంస్థలతో భయపెట్టి శివసేనను చీల్చింది. అదే సమయంలో పశ్చిమ బెంగాల్ లో మమత బెనర్జీ జోలికి పోలేదు. ఇక ఢిల్లీలో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పై కేసులు బనాయించి జైల్లోకి తోసి ఢిల్లీలో అధికారంలోకి రాగలిగింది. అదే సమయంలో తమిళనాడులో డీఎంకే జోలికి కూడా పోలేదు. అక్కడ అన్నా డీఎంకేతో పొత్తు పెట్టుకుంది. ఇప్పుడు విజయ్ పార్టీతో పొత్తుకు ప్రయత్నిస్తుంది. ఆంధ్రప్రదేశ్ లోనూ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలతో కూటమితో ఉన్నప్పటికీ అక్కడ కూటమికి ప్రత్యర్థిగా ఉన్న జగన్ జోలికి బీజేపీ వెళ్లడం లేదు. జగన్ మద్దతు ఎప్పటికైనా తమకు అవసరమని భావించడంతోనే పదకొండు నెలల నుంచి జగన్ పై ఉన్న కేసులు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. తాజాగా తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీని కూడా అదే రకంగా దారికి తెచ్చుకునే ప్రయత్నం చేస్తుంది. అవసరమైతే పొత్తు పెట్టుకోవడం లేకుంటే తమకు అవసరమైన సమయంలో మద్దతు ఇచ్చేలా వ్యవహరిస్తుందే తప్ప తన పార్టీలో విలీనం చేసుకునే ప్రయత్నం చేయదు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో ఒంటరిగా పోటీ చేయాలని బీజేపీ గట్టిగా భావిస్తుంది. ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోమని ఇప్పటికే నేతలు స్పష్టం చేశారు. అవసరమైతే రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలోకి రావడానికి అవసరమైన మద్దతు పొందేందుకు మాత్రమే ప్రయత్నిస్తుంది. ఆంధ్రప్రదేశ్ లో జగన్ ను కానీ, తెలంగాణలో కేసీఆర్ ను కాని బీజేపీ తమకు వ్యతిరేకంగా మలచుకోదు. జగన్, కేసీఆర్ లు కాంగ్రెస్ కు శత్రువులు కావడంతో తమకు మిత్రులుగానే చూడాలనుకుంటుంది. అదే బీజేపీ స్ట్రాటజీ. రానున్న కాలంలోనూ ఏపీ, తెలంగాణలలో అలాగే ఆ పార్టీ రాజకీయంగా అడుగులు వేయనుంది. అందుకే జగన్, కేసీఆర్ లకు వచ్చే ముప్పు లేదన్నది వాస్తవం

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణం...

**ఏలూరు – సూర్య వాస్తవం**

వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై రోజుకో రకమైన ఊహాగానాలు వస్తున్న వేళ.. కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమను.. నష్టాల నుంచి లాభాల్లోకి తీసుకు వచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. అదే సమయంలో భవిష్యత్‌లో స్టీల్ ప్లాంట్‌ను కాపాడేందుకు కొన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఇక విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేస్తారంటూ వస్తున్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. ఇలాంటి ప్రైవేటీకరణ వ్యాఖ్యలు చేసే బాధ్యతారహిత పార్టీలకు చెందిన నేతలు.. ఇక నుంచైనా తమ ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. నష్టాల్లో నడుస్తున్న వైజాగ్ ఉక్కు పరిశ్రమను.. తిరిగి లాభాల్లోకి తీసుకు వచ్చేందుకు.. కేంద్రం కొన్ని కఠిన నిర్ణయాలను అమలు చేస్తోందని భూపతిరాజు శ్రీనివాసవర్మ వెల్లడించారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తారంటూ ఆరోపణలు చేసేవారు ఇప్పటికైనా అలాంటి మాటలు మాట్లాడొద్దని పేర్కొన్నారు.

ఇక విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం రూ.11,500 కోట్లు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేసిన కేంద్రమంత్రి.. అది పరిశ్రమను కాపాడేందుకేనని స్పష్టం చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమ భవిష్యత్‌ను కూడా కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు అంతా సహకరించాలని కోరారు. విశాఖ ఉక్కు పరిశ్రమ భవిష్యత్తుకు ఎలాంటి ఢోకా లేదని ఈ సందర్భంగా కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ స్పష్టం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు, ట్రేడ్ యూనియన్ నేతల సాయంతో తిరిగి పరిశ్రమను లాభాల బాట పట్టిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఉక్కు పరిశ్రమ ప్రయోజనాల కోసం కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోక తప్పదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గిస్తూ తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయంతో దేశంలో విప్లవాత్మక మార్పులు వస్తాయని కేంద్రమంత్రి వెల్లడించారు. సామాన్యుల జీవితాల్లో సమూల మార్పులు రానున్నాయని పేర్కొన్నారు. 4 శ్లాబులు ఉన్న జీఎస్టీని 2 శ్లాబ్‌లకు తీసుకురావడంతో




రానున్న రోజుల్లో ప్రజలకు మరింత వెసులుబాటు కలగనుందని తెలిపారు. ఇక నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గంలో రైల్వేలు, నేషనల్ హైవేలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని శ్రీనివాసవర్మ వెల్లడించారు. ఎన్‌హెచ్-165 రహదారి విస్తరణకు రూ.3,200 కోట్లతో డీపీఆర్ సిద్ధమైందని స్పష్టం చేశారు. అతి త్వరలోనే నరసాపురం - చెన్నై వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభం కానున్నట్లు వివరించారు. ఇక నరసాపురం - అరుణాచలం ఎక్స్‌ప్రెస్ రైలును రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చారు. ఇక అన్ని గవర్నమెంట్ ఆఫీసులు ఒకే దగ్గర ఉండేలా కలెక్టరేట్‌ను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ తెలిపారు.

### కార్మిక సంఘాల దోబూచాలాట

విశాఖ స్టీల్ ఉద్యమం కొనసాగుతోంది. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రయత్నిస్తోందని ఉద్యోగులతో పాటు కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కానీ అటువంటిదేమీ లేదని కూటమి నేతలు చెబుతున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సైతం ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరణ జరగదని తేల్చి చెప్పారు. మరోవైపు స్టీల్ ప్లాంట్ లోని ప్రధాన విభాగాలకు సంబంధించి ప్రైవేటీకరణ జరిగిపోతోంది. ఇటువంటి తరుణంలో కార్మికులతోపాటు ఉద్యోగుల్లో ఆగ్రహం వ్యక్తం అవుతోంది. ఇటువంటి తరుణంలో విశాఖ ఎంపీ శ్రీ భరత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు అవి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ట్రోల్ చేస్తున్నాయి. వాస్తవానికి ఎంపీ శ్రీ భరత్ కొంతమంది కార్మిక సంఘ నాయకుల విషయంపై మాట్లా డారు. తన వద్దకు వచ్చి ఒకలా మాట్లాడుతున్నారని.. బయటకు వెళ్లి తనపై దుష్ప్రచారం చేస్తున్నారని.. మాటలను వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. కొంతమంది కార్మిక నాయకులకు నైతిక విలువలు కూడా లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ కాంట్రాక్టు పోస్టులను లక్షలకు లక్షలు అమ్ముకున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఆ నాయకులే కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గాజువాక లో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన ఆయన మీడియా ప్రతినిధులను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారు. కార్మిక నాయకులది రాజకీయ ఎత్తుగడగా కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. ప్రజలే అలాంటి వారిపై తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ జరగదని కూటమినేతలు చెబుతున్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం రూ.11 వేల కోట్లకు పైగా నిధులను సమకూర్చిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. అయితే ఆ ప్లాంట్ ఉత్పత్తి కోసమే ఈ నిధులను చెబుతుండగా.. అటువంటప్పుడు సొంత గనులు కేటాయించవచ్చు కదా అని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల 32 విభాగాలకు సంబంధించి ప్రైవేటీకరణ జరిపిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగదని.. కూటమి నేతలు మోసం చేస్తున్నారన్న విమర్శలు వైసీపీ నుంచి వినిపిస్తున్నాయి. అయితే వైసిపి ముసుగులో కొంతమంది కార్మిక నేతలు మాట్లాడుతున్నారన్న అనుమానం టిడిపి నాయకుల్లో ఉంది. అందులో భాగంగానే ఎంపీ శ్రీ భరత్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది.

# కూటమి నేతల్లో ఓవర్ కాన్ఫిడెన్స్

**విజయవాడ – సూర్య వాస్తవం**

అత్యధిక స్థానాలు గెలిచినప్పుడు అతి విశ్వాసం ఎక్కువగా ఉంటుంది. ఇక మనకు తిరుగేలేద నిపిస్తుంది. మరో కొన్ని దశాబ్దాల పాటు తమదే విజయం అని భ్రమిస్తుంది. అది ఎవరికైనా అంతే జరగుతుంది. అంతా ఫీల్ గుడ్ ఫ్యాక్టరే కనపడుతుంది. గతంలో వైసీపీ అధినేత జగన్ కూడా 151 నియోజకవర్గాల్లో గెలుపు సాధించగానే ఆయనను ఎవరూ పట్టుకోలేకపోయారు. ఇక మరో ముప్ఫయేళ్లు తానే సీఎం అని చెప్పుకొచ్చారు. టీడీపీ పూర్తిగా పతన మయిందని కూడా వ్యాఖ్యానించారు. ఇప్పుడు కూడా చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు అదే తరహాలో కనిపిస్తున్నారు. మొన్నటి ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను చూసి 2029 ఎన్నికల్లోనూ తమదే విజయం అని గట్టిగా నమ్ముతున్నారు. తాము చేస్తున్నసంక్షేమ పథ కాలతో పాటు అభివృద్ధి తమను మరోసారి అందలం ఎక్కిస్తుందని గుడ్డి నమ్మకంతో ఉన్నట్లు కనిపిస్తుంది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అలా లేవు. ఎమ్మెల్యేలపై ఏడాదిలోనే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుంది. చంద్రబాబు ఎంత కష్టపడినా, పవన్ కల్యాణ్ తాను నీతి నిజాయితీగా ఉన్నానని చెబుతున్నప్పటికీ లోకల్ పాలిటిక్స్ కూటమిని గెలుపుదిశగా నడిపించలేవన్న విషయాన్ని గ్రహించాలి. ఎమ్మెల్యేలు చేస్తున్న పనికి ఏం చర్యలు తీసుకున్నప్పటికీ రానున్న ఎన్నికల్లో గెలుపు అనేది చాలా కష్టమేనని రాజకీయ విశ్లేషకులు సయితం అంగీకరిస్తున్నారు. ఎందుకంటే ఎమ్మెల్యేలను మార్చినా, వారి ప్రభావం ఖచ్చితంగా నియోజకవర్గంలో పడుతుందని గత ఎన్నికల్లో వైసీపీ అధినేత తీసుకున్న నిర్ణయాలే ఉదాహరణ అని గుర్తుంచుకుంటే మంచిది. గత ఎన్నికల్లో 164 స్థానాల్లో కూటమి గెలిచిన తర్వాత ఎక్కువమంది నియోజక వర్గ ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గానికి సామంతరాజుగా మారిపోయారు. అక్కడ చంద్రబాబు, లోకేశ్ ఆదేశాలు చెల్లుబాటు కావు. ప్రతిపక్ష బలహీనంగా ఉండటంతో చంద్రబాబు గుడ్డినమ్మకంతో ముందుకు వెళుతున్నారు. పవన్ కల్యాణ్ కూడా వైసీపీని ఇక అధికారంలోకి రానిచ్చేది లేదని బీరాలు పలుకుతున్నారు. కాని 2024 వరకూ ఆ మాటలను జనం నమ్మారు. ఇక పవన్ కల్యాణ్ మాటలను కూడా జనం విశ్వసించే పరిస్థితుల్లో లేరన్నది వాస్తవం. ఎంత చెప్పినా, ఎన్ని శపథాలు చేసినా.. ఎంత గ్లామర్ ఉన్నప్పటికీ రాజకీయాలనేవి



అందలం ఎక్కించినంత సులువు గానే కిందకు పడేస్తాయన్న విష యాన్ని మరచి ఇద్దరు నేతలు వ్యవహరిస్తు న్నారన్న కామెంట్స్ బలంగా వినపడు తున్నాయి. ఎంత బాగా పరిపాలన చేసినా.. ఎన్ని సంక్షేమ పథకాలను అమలు చేసినా.. ఇదిగో అభివృద్ధి అని చాటి చెప్పినా ప్రజలు మార్పు కోరు కుంటారు. అది చంద్రబాబును, పవన్ కల్యాణ్‌ను చూసి ఓటెయ్యరు. తమ నియోజక వర్గంలో ఎమ్మెల్యేలు ఈ ఐదేళ్ల పాటు వ్యవహరించిన తీరును బేరీజు వేసుకుని జనం ఓట్లేస్తారు. పథకాలు ఎవరు వచ్చినా ఇస్తారు. అభివృద్ధి అనేది ఎవరు వచ్చినా జరుగుతుందన్న నమ్మకం జనంలో ఉంటుంది. అదే సమయంలో నియోజక వర్గంలో ఎమ్మెల్యేలను చూసి మాత్రమే ఒక నిర్ణయానికి వచ్చేస్తారు. అది పార్టీలకు శాపంగా మారుతుందని గుర్తుంచుకోవాలి. అందుకే గుడ్డిగా నమ్మకుండా మరో నాలుగేళ్ల సమయంలో ఏదైనా పెనుమార్పులు తీసుకు రాగలిగితే తప్ప కూటమి ఓటమి నుంచి బయటపడే అవకాశాలు లేవన్నది విశ్లేషకులు బలంగా చెబుతున్నారు. మరి చంద్రబాబు ఏం చేస్తారన్నది చూడాలి.

# సేవ్ ఆర్టీటి సేవ్ అనంతపురం

## - మహా పాదయాత్ర చేస్తున్న సాకే గోవింద్

**గుత్తి – సూర్య వాస్తవం, సెప్టెంబర్ 05:** గుత్తి మండలం ఉబిచెర్ల గ్రామం హైవే నుండి ఆర్డిటి సమస్త యొ క్క ఎఫ్ సి ఆర్ ఏ నిధులను వెంటనే మంజూరు చేయాలని ముఖ్య ఉద్దేశంతో సేవ్ ఆర్డిటి సేవ్ అనంతపురం నినాదాలతో మహా పాదయాత్ర కర్నూలు, అనంతపురం సరిహద్దు శివారు లోని ఉబిచర్ల హైవే నుండి పాద యాత్ర మొదలుపెట్టి కరడికొండ మీదగా గుత్తి ఎన్టీఆర్ సర్కిల్ నం దు ఉన్న అంబేద్కర్ కు విగ్రహానికి పూల మాల వేసిన అనంతరం పాదయాత్ర లో భాగంగా గాంధీ సర్కిల్ నందు సేవ్ ఆర్ డి టి సేవ్ అనంతపురం అని నినాదాలు చే సి అనంతరం పాదయాత్ర మిడు తూరు వరకు సాగింది. ఈ పాద యాత్రలో ప్రతి గ్రామం నుండి వందల మంది ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి పాదయాత్రలో పాల్గొ ని నా అడుగులో అడుగు పెడు తూ సేవ్ ఆర్డిటి సేవ్ అనంతపురం నినాదాలతో పాదయాత్ర సా గింది. మొదటి రోజు ఈ కార్యక్ర మంలో సాకే గోవింద్ బండల రామాంజనేయులు అంజన ప్రసాద్ అగ్గి రాముడు కొండయ్య రమేష్ ఓబులేష్ ఆనంద్ మిద్దె ఓబులేష్ రంగస్వామి గద్దల మోహన్ బాబు ఆదినారాయణ రాజు, తదితరులు పాల్గొన్నారు.



# ఎంత గొప్పవాడైనా.. ఒక ఉపాధ్యాయుడికి విద్యార్థే

- ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి
- ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం
- పాల్గొన్న కలెక్టర్, డీఈఓ, ఇతర ఉన్నతాధికారులు
- త్వరలోనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం:ఎమ్మెల్యే దగ్గుపాటి





**అనంతపురం క్రైం – సూర్య వాస్తవం, సెప్టెంబర్ 5:** ఎంత గొప్ప వారైనా ఒక ఉపాధ్యాయుడికి.. వారు ఒకప్పుడు విద్యార్థేనని.. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఆర్ట్స్ కళాశాలలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో జరిగిన గురుపూజోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జడ్పీ చైర్ పర్సన్ గిరిజమ్మ, ఇతర ముఖ్య నాయకులు, అధికారులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నాకు చదువు చెప్పిన గురువులను ఎప్పటికీ మర్చిపోలేనన్నారు. జీవితంలో కలెక్టర్ అయినా, ఎమ్మెల్యే అయినా, ముఖ్యమంత్రి అయినా సరే వారు ఒక ఉపాధ్యాయుడికి విద్యార్థేనన్నారు. ఎవరైనా సరే ప్రపంచంలో చేతులెత్తి నమస్కరించేది ఒక ఉపాధ్యాయుడికి మాత్రమే అన్నారు. జిల్లాలో 80 మందికి పైగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కి గురువులంటే ఎనలేని గౌరవం అని అందుకే వారి గురువులను విజయవాడకు పిలిపించి ఘనంగా సన్మానం చేశారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పాఠశాలల్లో సన్నబియ్యంతో మధ్యాహ్నం భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. అనంతపురం నగరంలో 30 ఏళ్లుగా పెండింగ్లో ఉన్న పాఠశాలలను అప్ గ్రేడ్ చేశామన్నారు. మొత్తం ఐదు పాఠశాలల్లో 88 మంది ఉపాధ్యాయులు అదనంగా వచ్చేలా చూసామన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పనిచేస్తోందని.. ఆర్థికపరమైన అంశాల మీద త్వరలోనే ఒక నిర్ణయం ఉంటుందని దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న, కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, కొండన్న, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.

## దార్శనికుడు సర్వేపల్లి రాధాకృష్ణ

### - సర్వేపల్లి రాధాకృష్ణ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకర రమేష్



**గుంతకల్లు–సూర్య వాస్తవం, సెప్టెంబర్ 5 :** స్థానిక కమల నగర్ నందు ఉన్న ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యాలయం నందు భారతరత్న రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకర రమేష్ అధ్యక్షత వహించి మొదటగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి నిర్మాణం తరగతి గదిలోనే జరుగుతుందని దేశ నిర్మాణంలో గురువు పాత్ర ఎంతో ఔన్నత్యం కలిగి ఉన్నానని సమాజానికి ఇంజనీర్లను, డాక్టర్లను, శాస్త్రవేత్తలను మేధావంతులను తయారుచేసే గొప్ప వ్యక్తి గురువేనని అలాంటి గురువుని గుర్తించుకొని గౌరవించాలని తెలిపారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల నందు ఉపాధ్యాయ సేవలు అందించడం అనంత ప్రజలు చేసుకున్న అదృష్టమని కొనియాడారు. అలాగే ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ అనుబంధ సంస్థ అయిన హెూమ్ ట్యూషన్స్ నందు ట్యూషన్స్ చెబుతూ ఒకవైపు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సి నందు జ్వాలాపురం అలేఖ్య ఇటీవలనే ఉపాధ్యాయ వృత్తికి ఎంపిక కావడం జరిగినది. ఈ సందర్భంగా ఆమెను ప్రత్యేకంగా దుశ్శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి కే మహేంద్ర, ధోని, చాందిని సభ్యులు సోనీ, శిరీష ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వాలంటీర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## కారుకు నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు




**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం, సెప్టెంబర్ 5 :** మండల కేంద్రమైన లక్కిరెడ్డిపల్లిలోని పాత మసీదు సమీపంలో డీలర్ అన్వర్ మారుతి కారుకు శుక్రవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టినట్లు బాధితుడు అన్వర్ భాష తెలిపారు. తన ఇంటి సమీపంలోని చెట్టు కింద కారు కొన్ని సంవత్సరాలుగా పెడుతున్నామని శుక్రవారం తెల్లవారుజామున నిద్రపోయే సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు కారుకు పెట్రోల్ పోసి నిప్పు పెట్టారన్నారు. ఈ సందర్భంగా కారు కాలుకుంటూ టైరు పగిలిన వెంటనే శబ్దం వచ్చి బయటకు వచ్చి చూసేసరికి కారు అప్పటికే సగం దగ్ధమైంది. కారు సుమారుగా నాలుగు లక్షల పైగా విలువ చేస్తుందని ఆయన తెలిపారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్సై రవీంద్రబాబు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. బాధితుడు అన్వర్ భాష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసామని ఎస్ఐ తెలిపారు.

## బీజేపీ తీర్థం పుచ్చుకున్న...

# వైసీపీ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు

- కాపు సమక్షంలో భారీగా బీజేపీలోకి చేరిక...
- వైసీపీ నుండి బీజేపీలోకి భారీగా చేరే అవకాశాలు
- రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు కాపు





**రాయదుర్గం – సూర్య వాస్తవం, సెప్టెంబర్ 5:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి వైస్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, కౌన్సిలర్లు షబ్బీర్, డిష్ గోవిందు, శ్రీనివాస్ రెడ్డి, వైసిపి నాయకులు బోరువెల్ నాగిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి వీరితోపాటు వైసీపీ నుండి బిజెపి పార్టీలోకి విజయవాడ బిజెపి కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో భారీగా చేరారు. మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఉపా ధ్యక్షులు కాపు రామచంద్ర రెడ్డి నాయకత్వాన్ని బలపరచడానికి రాయ దుర్గం నుండి పలు మండలు, గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో బిజెపిలో చేరబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సందర్భంగా పార్టీలో చేరిన శ్రీనివాస్ యాదవ్ శ్రీనివాస్ రెడ్డి డిష్ గోవిందు బోర్వెల్ నాగిరెడ్డి షబ్బీర్ తదితరులు మాట్లా డుతూ...గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఎన్నో సంవత్సరాల నుండి అహర్నిశలు శ్రమించి పార్టీ కోసం కష్ట పడిన పార్టీని నష్టాల్లో ముంచేందుకు కొంతమంది వ్యక్తులు వర్తిస్తున్నారని. కాపు రామచంద్రారెడ్డి నాయ కత్వాన్ని నియోజకవర్గంలో బలప రచడానికి పలు మండలాలు గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో బిజెపిలోకి చేరేందుకు చాలామంది సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి, రాయదుర్గం ప్రజలకు సేవలు చేయడానికి, భారతీయ జనతా పార్టీలోకి చేరినట్లు వారు అన్నారు. అదేవిధంగా రాయదుర్గం నియోజకవర్గంలో చాలామంది బిజెపిలోకి చేరితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉనికి కోల్పోతుందన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### - కంచికచర్ల ఏఎంసీ చైర్మన్ కోగంటి



**విజయవాడ– సూర్య వాస్తవం, సెప్టెంబర్ 5:** జర్నలిస్టుల తోడ్పాటుకు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), స్థానిక శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ల సహకారంతో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోగంటి బాబు కంచికచర్ల ప్రెస్ క్లబ్ సభ్యులకు హామీ ఇచ్చారు. శుక్రవారం కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఇటీవల చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన కోగంటి వెంకట సత్యనారాయణ ను కంచికచర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గంగిరెడ్డి రంగారావు మాస్టారు ఆధ్వర్యంలో కంచికచర్ల ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గంగిరెడ్డి రంగారావు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయవలసిందిగా కోగంటిని అభ్యర్థించారు. కోగంటి బాబు మాట్లాడుతూ విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే సౌమ్య ద్వారా సంబంధిత శాఖ మంత్రి కొలుసు పార్థసారథి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు భారీగా హామీలు ఇస్తున్నారే తప్ప ఆచరణలో సాధ్యం కావడం లేదని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గంగిరెడ్డి రంగారావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్నా జర్నలిస్టు సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ పెద్దలతో సంప్రదించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని బాబును గంగిరెడ్డి కోరారు. ఈనెల4 తేదీ న కంచికచర్ల సహకార సంఘం చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన గుత్తా వీర వెంకట రత్నంను కూడా ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల ప్రెస్ క్లబ్ సభ్యులు నన్నపనేని వెంకట దుర్గారావు,చాపా సత్యనారాయణ, గంపా మాధవరావు,బచ్చు వెంకటేశ్వరరావు,లంకోజి నాగమల్లేశ్వరరావు,పగడాల రాధాకృష్ణ, తోట క్రాంతి, మట్టిపల్లి బాలకృష్ణ, కొండవీటి రాధా కృష్ణ, కందిమళ్ళ భవాని, బొక్కా రవికుమార్, సుమన్ దేవ్, జల్లా హనుమంతురావు, బొక్కా నాగేశ్వర రావు, కట్టా తిరుపతి రావు, బొక్కా శ్రీకాంత్, అనుముల రంగారావు, గోపి తదితరులు పాల్గొన్నారు.



# గురువులను గౌరవించడం ఉత్తమ సంస్కారం

## - స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణన్ బహుముఖ ప్రజ్ఞాశాలి
## - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి





**వేంపల్లి - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 5:** భారతీయ సంస్కృతి గురువులకు విశిష్ట స్థానం కల్పించిందని, గురువులను గౌరవించడం ఉత్తమ సంస్కారానికి నిదర్శనం అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లిలో కాంగ్రెస్ నాయకులు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెండ్లిమర్రి మండలం, గుర్రాల చింతలపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ సైన్స్ ఉపాధ్యాయులు వైవి మునీశ్వర్ రెడ్డిని, వేంపల్లి రాజీవ్ నగర్ కాలనీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు చప్పిడి శిరీషను, వేంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సైన్స్ టీచర్ బి గోపాల్ నాయక్ ను, అల్రెడ్డిపల్లి సెకండరీ గ్రేడ్ టీచర్ సి జి గోవర్ధన్ ను ఘనంగా సన్మానించారు. శాలువలతో సత్కరించి, వారికి గొడుగులు బహూకరించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణన్ బహుముఖ ప్రజ్ఞాశాలి అని, గురువులకే గురువు అని, ఆయన పుట్టినరోజు అయిన సెప్టెంబర్ ఐదును ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకోవడం ఆనందదాయకం అన్నారు. గురుబ్రహ్మ, గురువిష్ణు, గురుదేవో మహేశ్వరః ,గురుసాక్షాత్ పరబ్రహ్మం తస్మై శ్రీ గురవే నమః అని మన సంస్కృతి గురువుకు విశిష్ట స్థానాన్ని ఇచ్చిందన్నారు.

మనం ఆరాధించే దేవుళ్ళు సైతం గురువులకు శిష్యులు .శ్రీరామచంద్రుడు వశిష్ట విశ్వామిత్రులకు, శ్రీకృష్ణుడు సాందీపునికి శిష్యులు అని తులసి రెడ్డి అన్నారు. భారతదేశపు భవిష్యత్తు భారత పార్లమెంట్ మీద కాదు, భారత దేశంలోని పాఠశాలల మీద, అనగా పాఠశాలలోని ఉపాధ్యాయుల మీద ఆధారపడి ఉందని మాజీ రాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణన్, ఏపీజే అబ్దుల్ కలాం అన్నారని తులసి రెడ్డి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తులసి రెడ్డి సతీమణి అలివేలమ్మ, కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రహ్మణ్యం, పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గపు కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ధ్రువ కుమార్ రెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, పాల్ సుధాకర్, నాగరాజు, రమణ, బద్రి, వినయ్ తదితరులు. పాల్గొన్నారు.

**మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు:** మిలాద్ ఉన్ నబీ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరీ సోదరులకు తులసి రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇస్లామిక్ మత స్థాపకుడైన మొహమద్ ప్రవక్త పుట్టినరోజును మిలాద్ ఉన్ నబీ పర్వదినంగా జరుపుకుంటారని తులసి రెడ్డి అన్నారు. క్రీస్తు శకం 570 సంవత్సరంలో సౌదీ అరేబియాలో, మక్కాలో అబ్దుల్లా, అమీనా అనే పుణ్య దంపతులకు మహమ్మద్ ప్రవక్త జన్మించారు. ఆనాటి అరేబియా ప్రాంతంలో ఉన్న సాంఘిక దురాచారాలను, మూఢనమ్మకాలను నిర్మూలించేందుకు కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త మహమ్మద్ ప్రవక్త అన్నారు. మహమ్మద్ ప్రవక్త జీవన విధానము ,ఆయన బోధనలు ఆదర్శం, అనుసరణీయం ,మార్గదర్శకం ,స్ఫూర్తిదాయకం అని తులసి రెడ్డి కొనియాడారు.

**కూటమి నాయకులారా సిగ్గు అనిపించడం లేదా?**
వేంపల్లి మేజర్ గ్రామపంచాయతీ దుస్థితి చూచి సిగ్గనిపించడం లేదా అని కూటమి నాయకులను తులసిరెడ్డి సూటిగా ప్రశ్నించారు. గత ఆరు నెలలుగా గ్రామపంచాయతీకి రెగ్యులర్ లేదు.గత ఆరు నెలలుగా పంచాయతీలోని పారిశుద్ధ్య సిబ్బందికి జీతాలు లేవు .పారిశుద్ధ్యం కోసం ఉపయోగించే ట్రాక్టర్లకు డీజిల్ పోయించుకునేటందుకు పంచాయతీలో డబ్బులు లేవు. పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది సమ్మెలో ఉన్నారు .పంచాయతీలో ప్రారంభించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభ్యంతరంగా ఆగిపోయింది .రోడ్ల విస్తరణ కార్యక్రమం అర్ధాంతరంగా ఆగిపోయింది .గ్రామపంచాయతీ మురికి కూ పంగా ,నరక కూపంగా తయారైంది .పందులు, కుక్కలు ,ఆవులు, దోమలతో ప్రజలు సహజీవనం చేస్తున్నారు. అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. ఇప్పటికైనా వేంపల్లి గ్రామపంచాయతీ దుస్థితిపై దృష్టి కేంద్రీకరించాలని స్థానిక కూటమి నాయకులకు, జిల్లా అధికారులకు తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు





**కనేకల్ - సూర్య వాస్తవం సెప్టెంబర్ 5 :** అనంతపురం జిల్లా కనేకల్ పట్టణంలో సయ్యద్ అబ్దుల్ వాహబ్ ఖాద్రి ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త 1500వ సంవత్సరం జన్మదిన ( ఈద్ మీలాద్ ఉన్ నబీ )వేడుకల ను శుక్రవారం ఉదయం ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పుట్టినరోజుకు చిహ్నంగా జెండా ఊరేగింపు మదిన మస్జీద్ నుండి ప్రారంభమై మెయిన్ రోడ్ ద్వారా బస్టాండ్ ఆవరణాన్ని చుట్టుకుని దివానే పీర్ రాహమూతులాలై దర్గాకు చేరుకొని అక్కడ దరూదే ఫాతిహా జరిగింది. హజరత్ అబ్దుల్ వహాబ్ ఖాద్రి గారు మొహమ్మద్ ప్రవక్త గొప్పతనాన్ని గురించి ప్రవచనం చేశారు. ఆ తరువాత మధ్యాహ్నం ఒంటిగంట నుంచి అన్నదాత కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ప్రత్యేకంగా ప్రవక్త మహమ్మద్ పవిత్ర కేశాన్ని భక్తుల దర్శనార్థం ప్రదర్శించారు. ఈ సందర్భంగా అనేక మంది భక్తులు పాల్గొని దీవెనలు పొందారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ముర్షిద్ పీర్ ఖాద్రి, సయ్యద్ ముర్తుజా పీర్ ఖాద్రి, నేమ్ తుల్లా ఖాద్రి, మాజీ సర్పంచ్ ఫక్రుద్దీన్ సాబ్, ఎంసి శర్మాస్, భక్తులు శర్మాస్, ముస్తఫా పాల్గొన్నారు.

### ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడికి
## జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు

**గాండ్లపెంట- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 5:** మండలంలోని గజ్జల వారి పల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు షబ్బీర్ భాషకు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం జరిగినది అవార్డు రావడం పట్ల మండల విద్యాధికారి కృష్ణ నాయక్ హర్షం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా షబ్బీర్ భాష గ్రహీత మాట్లాడుతూ ఆనందంగా ఉందని ఇది మరింత బాధ్యతను పెంచిందని మరింత చక్కగా పనిచేసి పిల్లల అభివృద్ధికి పాటుపడతానని తెలియజేశారు. అదేవిధంగా మండల ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసులు మండల ఉపాధ్యాయులు బృందం అభినందనలు తెలియజేశారు.



### ఐసీడీఎస్ ఉద్యోగిని ఫర్హాన
## కుటుంబానికి అండగా ఉంటాం
### - సీడీపీఓ సరస్వతి, యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాజు నాయక్ హామీ



**అనంతపురం - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 5:** ఐసీడీఎస్ సీనియర్ అసిస్టెంట్ ఫర్హాన కుటుంబానికి అం డగా ఉంటామని ఆ శాఖ బత్తల పల్లి సీడీపీఓ సరస్వతి, ఐసీడీఎస్ ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్య క్షుడు సుగాలి పాల్యా రాజు నాయక్ హామీ ఇచ్చారు. క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతూ తీవ్ర అనారోగ్యానికి గురై.. గురువారం రాత్రి ఆమె కన్నుమూసిన సంగతి తెలిసింది. ఐసీడీఎస్ శ్రీ సత్యసాయి జిల్లా పీడీ ప్రమీల ఆదేశాల మేరకు..శుక్రవారం ఉదయమే అనంతపురంలోని వారి ఇంటికి సీడీపీఓ సరస్వతి, యూనియన్ అధ్యక్షుడు రాజు నాయక్ చేరుకున్నారు. ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆ తరువాత ఫర్హాన సేవలను కొనియాడారు. ఆమె కుమార్తె, కుమారుడిని పరామర్శించి ఓదార్చారు. అంత్యక్రియల ఖర్చుల కోసం తక్షణ సాయంగా రూ.25 వేలు అందించారు. ప్రభుత్వపరంగా రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు తొందరగా అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 5:** తిరుపతి రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతో కోనంపేట సర్పంచ్ లక్ష్మీనారాయణ ఆధ్వరంలో శుక్రవారం కోనంపేటలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి 150 మంది కి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం 20 మందిని తిరుపతికి రెఫర్ చేసినట్టు సర్పంచు లక్ష్మీనారాయణ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఈ ఉచిత వైద్య శిబిరం ఎంతో ఉపయోగపడిందని సర్పంచ్ లక్ష్మీనారాయణ తెలిపారు.అనంతరం సర్పంచ్ లక్ష్మీనారాయణ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ వెంకటేష్ కుమార్ హాస్పటల్ సిబ్బందికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

### మిలాద్ ఉన్ నబి శుభాకాంక్షలు
## తెలిపిన యువనేత గుమ్మనూరు ఈశ్వర్






**పామిడి -సూర్య వాస్తవం, సెప్టెంబర్ 5:** పామిడిలో మిలాద్ ఉన్ నబి పర్వదినాన్ని పురస్కరించుకొని పామిడి పట్టణ ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు పామిడి షాదీ ఖానా మసీదు నందు ప్రత్యేక చదివింపులకు కార్య క్రమంలో పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు మిలాద్ నబి పర్వదిన శు భాకాంక్షలు తెలియజేసిన గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి, గుత్తి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ రాష్ట్ర వ్యాప్తంగా ,అనంతపురం జిల్లా వ్యాప్తంగా,గుంతకల్లు నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్నటు వంటి నా ముస్లిం సోదర సోదరీమణులు అందరూ చల్లగా ఉండాలని తెలియజేస్తూ మిలాద్ ఉన్ నబి పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు, ముస్లిం సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున ప్రార్థనలో పాల్గొన్నారు.

### రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన
## ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య

**విజయవాడ- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 5:** మీలాదున్నబి సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ మరియు గరీబ్ నవాజ్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ స్థానిక శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా జరుపుకునే మీలాదున్నబీ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయం అని రక్తదానం చేయడం ప్రాణదానం చేయడం లాంటిదని , రక్తదానం చేయటం వలన ఎమర్జెన్సీ సమయంలో ఎంతో మందికి ఉపయోగ పడుతుందని ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు, యువత ఇటువంటి సేవా కార్యక్రమాలలో విరివిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.


ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏచూరి రాము,రాష్ట్ర వక్ఫ్ బోర్డు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు లాయర్ కరిముల్లా ,ప్రతిభా స్కూల్ ప్రిన్సిపాల్ మస్తాన్ డైరెక్టర్ సిద్ధిక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 100కు పైగా యువకులు పాల్గొని రక్తదానం చేశారని కార్యక్రమం విజయవంతమైనదని డైరెక్టర్ సిద్ధిక్ తెలిపారు.





# విద్యావ్యవస్థలో సమున్నత మార్పులు తీసుకొచ్చాం

- విద్యార్థుల్లో ఉన్నతమైన విలువలు తీసుకరండి
- మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించాం
- ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
- 56 మందికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రదానం
- పండుగ వాతావరణంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు
- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి





**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 05:** ఉపాధ్యాయులు సమున్నత లక్ష్యంతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి విద్యా వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర రవాణా, క్రీడలు, యువజన శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని అజయ్ రెసిడెన్సీ హాలులో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, ప్యాల అగ్రి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వర నాయుడు, అటవీ శాఖ డైరెక్టర్ రెడ్డయ్య ప్రధాన అతిధులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, క్రీడలు మరియు యువజన శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించి విద్యా వ్యవస్థను మరింత సమర్థవంతం చేయాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఉన్నతమైన విలువలు, విజ్ఞానం నూరిపోసి భవిష్యత్ తరాలను సమాజానికి దిశానిర్దేశం చేసేలా తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటయ్యాక విద్యా రంగంలో పెను మార్పులు తీసుకువచ్చామన్నారు. ఇందులో భాగంగానే మెగా డీఎస్సీ నిర్వహించి 16,347 ఉపాధ్యాయ పోస్టులను అత్యంత పారదర్శకంగా భర్తీ చేసినట్లు తెలిపారు. గత డీఎస్సీలతో పోలిస్తే ఈ విడత డీఎస్సీ ప్రత్యేకత సంతరించుకుందని వివరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా భర్తీ ప్రక్రియ పూర్తయిందన్నారు. స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్‌ను 2 శాతం నుంచి 3 శాతానికి పెంచినట్లు, ఈ క్రమంలో 421 పోస్టులను స్పోర్ట్స్ కోటా కింద భర్తీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. అలాగే 175 నియోజకవర్గాల్లో ఎంపికైన అభ్యర్థులందరికీ విజయవాడలో ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఉత్తర్వులు ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద ఎలాంటి లోటు లేకుండా, గతంలో కంటే మిన్నగా విద్యార్థులందరికీ పోషకాలతో కూడిన ఆహారం అందిస్తున్నామని చెప్పారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా మెనూ ప్రకారం భోజన పదార్థాలను అందిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేసిన 117 జీఓను రద్దు చేశామని, ఉపాధ్యాయ సమస్యలను చట్ట పరిమితులలో పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అలాగే స్త్రీశక్తి పథకం కింద రాష్ట్రంలోని మహిళలందరికీ ఎక్కడినుండి ఎక్కడికైనా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ ఎప్పటికప్పుడు విద్యార్థుల్లో వున్న ప్రతిభను గుర్తించి... వాటిని ఏ విధంగా సమాజానికి ఉపయోగపడుతుందో గుర్తించి ముందుకు నడిపేవారే గురువులు అన్నారు. ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న "డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవం ప్రతి ఒక్కరికి ప్రేరణ అవుతుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడమే కాకుండా, బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యం" అని అన్నారు. గురువులు విద్యార్థులలో క్రమశిక్షణ, విలువలను నేర్పడం, సమాజంలో ఒడిదుడుకులను ఎలా ఎదుర్కోవాలో నేర్పిస్తారన్నారు. మన జిల్లాలో అత్యుత్తమ సేవలు అందించి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ది మంచి పేరు తెచ్చుకున్న 56 మంది గురువులను సన్మానించుకుంటున్నామన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా గురువుల స్థానం గొప్పదన్నారు. దేశం అభివృద్ధి చెందాలన్నా, ప్రగతి ప్రధాన నిలవాలన్న ఉత్తమ పౌరులు తయారు చేసే బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. అనంతరం అతిధులు 56 మంది ఉపాధ్యాయులను పేరుపేరునా ఆత్మీయంగా పలకరిస్తూ ఘనంగా సన్మానం చేశారు. అంతకుముందు సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, గవర్నమెంట్ హై స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డీఈఓ కె.సుబ్రహ్మణ్యం డిప్యూటీ డిఈఓలు, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ సంఘ నేతలు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## గురువు కృషికి తగిన ఫలితం

- పేద విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యం
- పులికొండ ఎస్జీటీ ఉపాధ్యాయుడు మారుతి
- కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు ప్రదానం



**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 05:** కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయంలోని సునయన ఆడిటోరియం నందు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథులుగా కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాష, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు,పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ హాజరయ్యారు. వారి ఆధ్వర్యంలో 31 ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు లు అందజేసి సత్కరించారు. అందులో భాగంగా పత్తికొండ మండలం జడ్పీహెచ్ఎస్ పులికొండ గ్రామ స్కూల్లో విద్యాబోధన నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు మారుతికి ఘనంగా సత్కారం లభించింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు మారుతి మాట్లాడుతూ 2012 డీఎస్సీలో ఉపాధ్యాయ వృత్తికి ఎన్నికైనట్లు తెలియజేశారు వృత్తిలో భాగంగా మొట్టమొదట తుగ్గలి మండలం రాంపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన ప్రారంభమైందన్నారు. 2017 జనరల్ ట్రాన్స్‌ఫర్‌లో అదే మండలం మారుమూల గ్రామమైన పులికొండ యూపీ పాఠశాల లో విధులు ప్రారం భించినట్లు తెలిపారు. యూపీ గా ఉన్న పాఠశాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్థాయికి పెంచడానికి శక్తి మించి తన వంతుగా ఎంతో కృషి చేసినట్టు తెలిపారు. విద్యార్థులకు అంబేద్కర్ గురుకుల, మహాత్మజ్యోతి పూలే గురుకుల ప్రవేశిక పరీక్ష లకు ఉచితంగా శిక్షణ అందించినట్లు తెలిపారు ఉపాధ్యాయ వృత్తిలో మొదటిసారిగా విధులు నిర్వహించిన రెండు వలస గ్రామాలలో వలసలను అడ్డుకొని,చిన్నారులను పాఠశాలలో చేర్పించి అధిక సంఖ్య పెంచేందుకు అహర్నిశలు కృషి చేశామ న్నారు. ప్రస్తుతం 13 సంవత్సరాలుగా పేద విద్యార్థుల అభ్యున్నతికి ఎంతో కృషి చేసినట్లు తెలిపారు గురువుల కృషిని గుర్తించి ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఘనంగా సత్కరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు ప్రతి ఉపాధ్యాయులు రేపటి సమాజ నిర్మాతలని ప్రతి ఒక్కరూ అంతఃకరణ శుద్ధితో పేద విద్యార్థులకు విద్యాబోధన చేసి వారి అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల విభాగాధిపతులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు గురైన విద్యార్థిని

- జిల్లా విద్యాధికారుల పర్యవేక్షణ లోపం



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 05:** రాయచోటి పట్టణంలోని సుండుపల్లి మార్గంలో గల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో శుక్రవారం వైష్ణవి అనే విద్యార్థిని పాము కాటుకు గురైంది. ఉపాధ్యాయుల సహాయంతో వెంటనే ఆమెను రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు .వైద్యుల విద్యార్థిని ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని తెలిపారు.పాఠశాల విద్యార్థులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండటంతో పెద్ద ప్రమాదం తప్పింది.దీంతో విద్యార్థి సంఘ నాయకుడు తుమ్మల లవ కుమార్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఉండే కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల లు అయ్యోమయంగా మారిపో యాయనీ దింతోరాయచోటి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థినికి పాము కాటు రాయచోటి కేజీబీవీ పాఠశాల నందు పనిచేసే ప్రిన్సిపల్ పై గతంలో కూడా అనేక రకాలైన ఆరోపణలు వచ్చినప్పటికీ శాఖపరమైన చర్యలు ఏ మాత్రం తీసుకోలేదు.అధికారులు ప్రోత్సాహముతో తప్పుల మీద తప్పులు చేస్తున్నప్పటికీ చర్యలు శూన్యం అన్నారు. ఇప్పటికైనా అధికారులు నిద్ర లేస్తారో లేదో వేచి చూడాలి అంటూ ఏఐఆర్ఎస్ఏ ప్రెసిడెంట్ తుమ్మల లవకుమార్ ఆరోపించారు.

## పేద మైనార్టీ విద్యార్థులకు ఖురాన్ గ్రంథం బహుకరణ...


**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 5:** మిలాద్ ఉన్ నబి పండగ సందర్భంగా పత్తికొండలోని ముస్లిమ్స్ వీధిలోని మైనార్టీ విద్యార్థులకు హెచ్ ఎస్ యూత్ ఆధ్వర్యంలో కురాన్ గ్రంథాలను మైనార్టీ విద్యార్థులకు బహుకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఫారుక్ ఆఫీసాబ్ ఆష్పన్ నెంబర్ మీ రావు హుస్సేన్ గౌస్ రెహమాన్ పాల్గొనగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిమ్మయ్య చౌదరి, అడ్వకేట్ సురేష్ కుమార్ చేతులు మీదుగా విద్యార్థులకు ఖురాన్ గ్రంథాలు అందించారు.




## విచిత్ర దొంగలు...!

- గుళ్లో హుండీ మాయం..
- నెల తరువాత చోరీ చేసిన నగదు గుడి ఆవరణలో
- ఇదంతా అమ్మవారి మహత్యం : స్థానికులు





**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 5:** గుడిలో ఎత్తుకెళ్లిన మొత్తం సొమ్మును తిరిగి అదే గుడిలో వదిలేసి చెంప లేసుకుని గుంజీలు తీసుకొని వెళ్లారు. ఈ విచిత్ర ఘటన బుక్కరాయసముద్రంలోని నెల క్రితం ఓ ఆలయంలో చోటు చేసుకోగా.... ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అసలేం జరిగిందంటే.. బుక్కరాయసముద్రం చెరువుకట్ట వద్ద ఉన్న ముసలమ్మ ఆలయంలో నెల రోజుల క్రితం చోరీ జరిగింది. కొందరు గుర్తు తెలియని దుండగులు గుళ్లోకి ప్రవేశించి.. హుండీని ఎత్తుకెళ్లారు. అయితే నెల రోజులు గడిచాక ఏం జరిగిందో తెలియదుగానీ చోరీ చేసిన నగదును ఓ సంచిలో ఉంచి.. గుడి ఆవరణలో ఉంచి వెళ్లారు. చోరీ చేసిన నగదుతో పాటు ఓ లేఖను కూడా దొంగలు ఆలయం వద్ద ఉంచి వెళ్లారు. ఉదయం పూజాదికార్యక్రమాల కోసం గుడి తెరచిన పూజారికి.. గుడి ఆవరణలో డబ్బుల మూట కనిపించింది. అక్కడే ఉన్న లేఖను విప్పి చూడగా.. గుడి హుండీలో డబ్బు దొంగిలించడంతో తమ పిల్లలు అనారోగ్యం బారిన పడ్డారని, తప్పై పోయిందని లేఖలో పేర్కొన్నారు. ఇక దొంగలు తిరిగి తెచ్చిన డబ్బును ఆలయ నిర్వాహకులు లెక్కించగా.. మొత్తం రూ.1,86,486 ఉన్నట్లు గుర్తించారు.అమ్మవారి మహత్యం వల్లే దోచుకెళ్లిన నగదును దొంగలు తిరిగి తీసుకొచ్చి తెచ్చిపెట్టారని ఆలయ నిర్వాహకులు చెప్పారు.

### ఉత్తమ ఉపాధ్యాయునికి
## మంత్రిచే ఘన సన్మానం



**వీరబల్లి - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 05:** అన్నమయ్య జిల్లాలోని రాజంపేట నియోజ కవర్గం వీరబల్లి మండలంలోని వీర బల్లి ఉర్దూఎంపీపీ ఎస్ పాఠశాలలో పనిచేసే అత్తర్ మొహమ్మద్ అనే ఉపాధ్యాయుడికి ఉత్తం ఉపాధ్యాయుడు గా అవార్డు రావడంతో రవాణా క్రీడ యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చే ఘన సన్మానం లభించింది. ఉపాధ్యాయులు గ్రామీణ ప్రాంతాలలో విద్యను విద్యార్థులకు అందిం చడంలో వారి తల్లిదండ్రుల నుంచి కావడం జరుగు తుందని మంత్రి అన్నారు. మారు మూల ప్రాంతాలలో సామాన్యంగా అంతా పేద విద్యార్థులే ఉంటారని వారికి తమ వంతు సహాయంగా అందించేది ఇదే కావున ప్రతి ఒక్కరూ పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని తమ పిల్లల లాగానే చూసుకొని విద్యను అందించాలంటూ ఆయన వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందితో పాటు పలువురు పాల్గొన్నారు.

### పక్కా సమాచారం అందినా
## స్పందించని అధికారులు



**పామిడి- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 5:** మండల పరిధిలోని గులిమికొండ్లకొట్టాల సమీపంలోని కొండ దగ్గర ప్రభుత్వానికి సంబంధించిన పిడిఎఫ్ (స్టోర్ బియ్యం)కంబగిరి క్రసింగ్ స్టోన్ దగ్గర దాదాపు 15 టన్నుల బియ్యంను అక్రమంగా నిల్వ చేసినట్లు శుక్రవారం పక్కగా స్థానిక రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ ఉన్నతాధికారులకు, తెలియజేసిన ఏమాత్రం స్పందించక పోవడంలో గల ఆంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ చౌక డిపో బియ్యం యొక్క అక్రమ రవాణాలను, డీలర్ల అక్రమ తూకాలను అరికట్టడానికి చేత కాదు గాని స్థానిక పాత్రికేయిలు, ప్రజలు ఫోటోలు వీడియోలు గల సాక్షాదారాలను పక్కాగా సంబంధిత అధికారులు అందరికీ పంపిన పట్టించుకోకపోవడం శోచనీయమని ప్రజల ఆగ్రహం వ్యక్తం పరుస్తున్నారు. వాటిని తరలించడానికి ప్రయత్నం చేస్తుండగా ప్రజలు పాత్రికేయులు అడ్డుకున్నారు.

### బాలికల వసతి గృహానికి
## రోడ్డు నిర్మాణానికి శ్రీకారం
### - రోటరీ క్లబ్ అధ్యక్షులు ఏ.నాగురయ్య
### సొంత నిధులతో ఏర్పాటు



**నాయుడుపేట- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 05:** నాయుడుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం సముదాయంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు ఆదివారం ఏ నాగురయ్య సొంత నిధులతో సుమారు 100 మీటర్ల గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేశారు. వర్షాకాలంలో వసతి గృహ సముదాయం నీటితో నిండిపోయి విద్యార్థులు నడవలేని పరిస్థితుల్లో అధ్వానంగా ఉండేది. బాలికల వసతి గృహంలో రోడ్డు నిర్మించాలని నాయుడుపేట రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఏ నాగురయ్య దృష్టికి తీసుకుపోవడంతో స్పందించిన ఆయన తన సొంత నిధులతో రోడ్డు నిర్మించారు. ఈరోడ్డు ను శుక్రవారం రోటరీ క్లబ్ గవర్నర్ రవీంద్ర ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాటరీ క్లబ్ రోటరీ క్లబ్ ఆధ్వర్యం లో బాలికల వసతి గృహ సముదాయంలో మౌలిక వసతులు మెరుగు పరి చేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఏ నాగూరయ్య, సెక్రటరీ బి సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్, జె రాజగోపాల్, నాగలాపురం రామ్మోహన్, కృష్ణారావు, సోమశేఖర్, రామచంద్రారెడ్డి, హరిబాబు, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, సుజిత్, ప్రసాద్, శంకర్ లాల్ పలువురు ఉపాధ్యాయులు, హాస్టల్ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

### బాబా మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం



**తనకల్లు - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 5 :** శ్రీ సత్య సాయి జిల్లా మండల కేంద్రం లోని మదనపల్లి రోడ్డునందు మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం చేసి మంచి మనసుతో ఆశీర్వదించి మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లాలని ఎస్సై గోపి చల్లని దీవెనలు ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ మహిళా అధ్యక్షురాలు తోట సరోజమ్మ, హాస్పిటల్ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం, కరే సత్యం, రిపోర్టర్ మల్లికార్జున శ్రీనివాసులు, జయరాజ్, క్లస్టర్ ఇంచార్జ్ పీజీ మల్లికార్జున, హరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### యూరియా కొరతపై
# నిరసన ర్యాలీని విజయవంతం చేయాలి

- రైతుల పక్షపాతి వైయస్సార్
- ఉచిత విద్యుత్‌పై తొలి సంతకం చేసిన ఘనత వైఎస్ఆర్‌దే
- వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు
- యూరియా కొరతతో విలవిలాడుతున్న రైతులు
- ఆర్‌బికెలు, మార్క్‌ఫెడ్‌ల ద్వారా సబ్సిడీ ఎరువులు, విత్తనాలు పంపిణీ చేసిన జగన్
- రైతులకు అవసరమైన యూరియాను వెంటనే సరఫరా చేయాలి
- వైసీపీ పట్టణ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి
- వైసీపీ మండల అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్
- నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక





**నాయుడుపేట- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 05:** యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్న రైతులకు అవసరమైన యూరియా ను వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సారధ్యంలో ఈనెల 9వ తేదీన సూళ్లూరుపేట ఆర్డీవో కార్యాలయం ఎదుట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరగనున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి,నాయుడుపేట మండల వైసీపీ అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్,నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపికలు అన్నారు.శుక్రవారం నాయు డుపేట పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కిలివేట్ సంజీవయ్య క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న పట్టణ వైసిపి అధ్యక్షులు కలికి మాధవరెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేసి రైతులకు ఉచిత కరెంటు పథకంపై తొలి సంతకం చేసి రైతుల పక్షపాతిగా నిలిచారని కొని యాడారు. రాష్ట్రంలో యూరియా బ్లాక్ మార్కెట్కు తరలిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయం దండగ అని ప్రకటించిన చంద్రబాబు అందుకు తగ్గట్టుగా యూరియా కృత్రిమ కొరత సృష్టించి, రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రతిపక్ష నేతగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పోరాట ఫలితంగా పత్తి,మామిడి రైతులకు గిట్టుబాటు ధర లభించడంతోపాటు ఫీజు రీయింబర్స్మెంట్ అమల్లోకి వచ్చిందని గుర్తు చేశారు. తమ ప్రభుత్వ పాలనలో 75 కిలోల ధాన్యం బస్తా రూ 2250 నుండి రూ 2300 వరకు కొనుగోలు చేశారని గుర్తు చేశారు.ప్రస్తుతం రైతుల పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లేక కేవలం 1300 రూపాయలకే విక్రయి ంచాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోతున్న రైతులకు యూరియా కొరత మూలిగే నక్క పై తాటికాయబడ్డ సందర్భంగా రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని అన్నారు.తమ ప్రభుత్వ పాలనలో ఆర్బీకేలు, మార్క్ ఫెడ్ ల ద్వారా రైతులకు సబ్సిడీ ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు అందజేసి రైతులను అన్ని విధాల ఆదుకున్నామని తెలియ జేశారు. రైతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తామన్న కూటమి ప్రభుత్వం సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు అందిం చకపోగా కృత్రిమ యూరియా కొరత సృష్టించి రైతుల వెన్నెముక విరుస్తుందని విమర్శించారు. వైసిపి ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీ సూళ్లూరుపేట ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం అనంతరం రైతులకు అవసరమైన యూరి యాను సరఫరా చేయాలని కోరుతూ ఆర్డీవోకు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలియజేశారు. నాయు డుపేట మున్సిపల్ ఛైర్‌పర్సన్ కటకం దీపిక మాట్లాడుతూ వైసిపి ఆధ్వర్యంలో జరుగునున్న యూరియా కొరతపై నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్ర మంలో విజయ డైరీ డైరెక్టర్ కట్టా భవాని శంకర్ రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ కౌన్సిలర్లు దారా రవి,కావేరి పాకం అశోక్ కుమార్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ షబ్బీర్, వైసీపీ క్రిస్టియన్ మైనారిటీ జిల్లా కార్యదర్శి భావన్ అనుదీప్, వైసిపి పట్టణ ప్రధాన కార్యదర్శి పేర్నాటి రాహుల్, శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గంధవల్లి సిద్దయ్య, వైసిపి నాయకులు ఎం.ముత్యాల రెడ్డి, సుబ్బారెడ్డి, నిడిగింటి చిట్టిబాబు, దేవత గోపి,పలువురు నాయకులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో ఆరుగురు అరెస్ట్



**మదనపల్లె - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 05:** హత్యాయత్నం కేసులో 6 మంది నిందితులను అరెస్టు చేసినట్లు డీఎస్పీ మహేంద్ర తెలిపారు. స్థానిక రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం నిందితులని అరెస్టు చూపించారు. అరెస్ట్ కు సంబంధించి డిఎస్పి మహేంద్ర మాట్లాడుతూ మదనపల్లె పట్టణం బికేపల్లి కాలనీకి చెందిన షేక్ సలీం భాషా కు రాయచోటికు చెందిన షేక్ జావేద్, షేక్ షామీర్ హుస్సేన్ లకు ఆస్తి తగాదాలు ఉన్నాయి. ఈ క్రమంలో గత కొద్ది కాలంగా ఇరు కుటుంబాల వారు పలుమార్లు ఘర్షణలకు పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో ఎలాగైనా మదనపల్లి బీకే పల్లి కాలనీలో ఉన్న షేక్ సలీం బాషా చెందిన ఇంటిని స్వాధీనం చేసుకోవాలన్న ఆవేశంతో షేక్ జావేద్, షేక్ షామీర్ హుస్సేన్ లు తన బంధువులైన షేక్ ఇలాహీ, వేంపల్లి మస్తాన్, షేక్ అమీర్ సాహెబ్, కొమ్మిరి శెట్టి విశ్వనాథ్ లను వెంటబెట్టుకొని ఈనెల 3 తేదీ ఉదయం మదనపల్లె పట్టణంలోని బీకేపల్లి కాలనీకి వచ్చారు. ఇంటి ముందు గేట్ ను ధ్వంసం చేస్తుండగా కింద పోర్షన్ లో అద్దెకుంటున్న బుక్యా రమేష్ నాయక్ ఎందుకలా చేస్తున్నారని అడ్డగించాడు. మొదట గేట్లు తీయాలని బలవంతం చేయగా, రమేష్ నాయక్ తీయకపోవడంతో వెంట తెచ్చుకున్న పెట్రోల్ పోసి ఇప్పంటించారు. అంతేకాకుండా అటుగా వచ్చిన స్థానికుడు ప్రశ్నించడంతో అతని ద్విచక్ర వాహనాన్ని ధ్వంసం చేశారు. ఈ సమయంలో 100 ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరడంతో నిందితులు పరారయ్యారు. ఈశ్వర్ నాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితులను స్థానిక రామారావు కాలని ఆటోస్టాండ్ వద్ద అరెస్టు చేశారు. కేసు పురోగతి సాధించడంలో, నిందితులను అరెస్ట్ చేయడంలో కృషి చేసిన సీఐ రాజారెడ్డి, ఎస్ఐ రహీముల్లా ను అభినందించారు.

### ఎమ్మెల్యే విజయశ్రీని సన్మానించిన
## టీడీపీ నేత కాపులూరు చక్రపాణి



**నాయుడుపేట - సూర్య వాసవం, సెప్టెంబర్ 05:** సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ ని టిడిపి నేత కాపులూరు చక్రపాణి ఘనంగా సన్మానించారు. శుక్రవారం ఓజిలి మండలం కురుగొండ సహకార సంఘం అధ్యక్షులుగా డాక్టర్ దారా అంకయ్య ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కి టిడిపి నేత కాపులూరు చక్రపాణి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. అలాగే కురుగొండ సహకార సంఘం అధ్యక్షులు డాక్టర్ దారా అంకయ్యకు శాలువా కప్పి,పుష్పగుచ్ఛం అందజేసి, సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్‌గా బంగారు కృష్ణమూర్తి



**కదిరి - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 5:** కదిరి ఆర్టీసీ డిపో నందు కండక్టర్గా సేవలు అందించి వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్న అనంతరం ఆయన వ్యాపార రీత్యా అంచలంచెలుగా ఎదిగి, అనంతరం కదిరి తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం తీసుకున్న ఆయన నిరంతరం అనేక సేవా కార్యక్రమాలలో మిళితమై, ఐదు రూపాయలకే అన్నం పెట్టి ప్రజలకు, నిరుపేదలకు బాసటగా నిలిచాడు. అనునిత్యం ఈయన సేవా కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్గా నియమించిన సందర్భంగా ఆయన సహఉద్యోగులు, మాజీ కండక్టర్లు శుక్రవారం ఆర్టీసీ డిపో నందు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా బంగారు కృష్ణమూర్తి మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అన్నారు, ఉద్యోగరీత్యా ప్రజా సేవలో నిత్యం సేవకునిగా పనిచేశాను అని, అనంతరం వ్యాపార రీత్యా ప్రజా సేవలో నిత్యం ఎన్నో సేవలు అందించేందుకు అందుబాటులో అనునిత్యం ఉంటానని పేర్కొన్నారు తాను కండక్టర్గా పనిచేసే సమయంలో ఎంతోమందికి సహాయం చేయడంలో ముందున్నానని, ప్రభుత్వం నాపై నమ్మకం ఉంచి అరుదైన పదవిని నియమించినందుకుగాను మరింత బాధ్యతగా సేవలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగుల సంఘం నాయకులు హరి మోహన్, వెంకటరమణారెడ్డి, భాష, గోపాలకృష్ణ, సురేందర్ రెడ్డి, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

### వివాహ మహోత్సవానికి
## మంత్రి సత్య కుమార్‌కు ఆహ్వానం



**నాయుడుపేట- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 05:** తిరుపతి నగరంలోని శ్రీ కన్వెన్షన్‌లో అక్టోబర్ 1వ తేదీన జరగనున్న తన కుమార్తె నేహా, గిరీష్ కుమార్‌ల వివాహ మహోత్సవానికి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై సత్యకుమార్‌కు నాయుడుపేట పట్టణానికి చెందిన బిజెపి నేత దువ్వూరు మధుసూదన్ రెడ్డి శుభలేఖ అందజేశారు. గుంటూరులో శు క్రవారం జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్ ను దువ్వూరు మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ మంత్రి సత్య కుమార్‌కు శుభలేఖ అందజేశారు. వారి వెంట బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర మాజీ కార్యదర్శి బొల్లకాయల విజయభాస్కర్, బిజెపి మాజీ జిల్లా కార్యదర్శి ఆశా చెంచు కృష్ణయ్య ఉన్నారు.

# ఘనంగా పెద్ద మసీదులో మీలాద్ ఉన్ నబి వేడుకలు

- ప్రవక్త 1500 సంవత్సరం జన్మదిన సందర్భంగా పట్టణ పురవీధుల్లో భారీ ర్యాలీ
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మైనార్టీ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఫారుక్ షిబ్లి
- పెద్ద మసీదులో, మదర్సాలో భారీ అన్న వితరణ



**విజయవాడ– సూర్య వాస్తవం, సెప్టెంబర్ 5 :** మీలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా నందిగామ పట్టణంలోని పెద్ద మసీదు నందు ఘనంగా నిర్వహించారు. జలుసే మహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంలో ర్యాలీలో సయ్యద్ సుల్తాన్ఇబ్నైె హుస్సేన్ చిష్టి బాబా ఖాజా గరీబ్ నవాజ్ పీఠాధిపతి, మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ ఫారుక్ షిబ్లి, కొండపల్లి దర్గా పీఠాధిపతి, రాష్ట్ర అహలెస్ సున్నత్ జమాత్ ప్రతినిధి కొండపల్లి అల్తాఫ్ బాబా, ప్రముఖ సౌత్ ఇండియా మత గురువు అల్తాఫ్ ఖాన్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, నందిగామ పట్టణ ఐదు మసీదుల ముత్తవల్లీలు, ముస్లిం సంఘాల నాయకులు పాల్గొని ర్యాలీ ఘనంగా నిర్వ హించారు. పాల్గొన్నారు. ఇళ్ళు, మసీదులు, ఇతర భవనాలపై, లోపల పండుగ బ్యానర్లు, బంటింగ్‌లు మసీదులు, ఇతర కమ్యూనిటీ భవనాలలో సామూహిక భోజనాలు మొహమ్మద్ జీవితం, పనులు, బోధనల గురించి కథలు, కవితలు (నాట్స్)వినడానికి సమావేశాలు, సౌదీ అరేబియాలోని పవిత్ర నగరాలైన మక్కా, మదీనాలోని మసీదుల ఫోటోలను ప్రదర్శించే ప్రదర్శనలు నిర్వహిఌచారు. ఆకుపచ్చ జెండాలు లేదా బ్యానర్లు లేదా ఆకుపచ్చ రిబ్బన్లు లేదా దుస్తులను ధరిస్తారు. ఆకుపచ్చ రంగు ఇస్లాం, స్వర్గాన్ని సూచిస్తుంది.ముహమ్మద్ ప్రవక్త విశిష్టత అజ్ఞానంతో, అరకొర జ్ఞానంతో ఊగిసలాడుతున్న నేటి ఆధునిక తరానికి జ్ఞానకాంతులతో సన్మార్గం చూపిన యోధుడు ఈ లోకం వీడి దాదాపు 1500 ఏళ్లకు పైగా



అవుతున్నా ఆ మహనీయుని బోధనలు ఇప్పటికీ మనవద్ద సురక్షితంగా ఉన్నాయంటే ఆ మహనీయుని విశిష్టత తెలుస్తుంది.

ఆ మహనీయుడు చెప్పినవి నేటి తరం ఆచరించగలిగితే ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. ఓ సత్సమాజం ఆవిష్కృతమవుతుంది. నేటి ఆధునిక పరిస్థితుల నేపథ్యంలో ముహమ్మద్ ప్రవక్త బోధనలు గుర్తు చేసు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని మత గురువులు అన్నారు. ప్రవక్త జీవితానికి సంబంధించిన విశేషాలను వివరించ్చినారు. మత సామరస్యం, శాంతికి ప్రతీకగా ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ విధంగా మీలాదున్నబి జులూస్ అనేది ప్రవక్త ముహమ్మద్ సల్లేల్లాహు అలైహి వ సల్లం జీవితాన్ని గౌరవిస్తూ చేసే ఒక మతపరమైన పాదయాత్రగా నందిగామ జుమా మసీదు నుండి బయలుదేరి పాత బస్టాండ్ వైపు నుండి టీవీ రోడ్ వేపుగా, గాంధీ సెంటర్ కు చ సబ్ రిజిస్టర్ పక్క సందు నుండి మరల జుమా మసీదు వద్దకు చేరిన పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో చిన్నారుల ప్రదర్శన ఆకర్షణీయంగా ఉన్నది. ఈ సందర్భంగా వచ్చిన ప్రత్యేక అతిథులు తమ సందేశాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పెద్ద మసీదులో విశ్వశాంతి కోసం ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అనంతరం పెద్ద మసీదులో , మదర్సా నందు భారీ అన్న వితరణ లంగర్ నిర్వహిఌచారు. ఈ కార్యక్రమంలో పెద్ద మసీదు ముత్తవల్లి మహమ్మద్ ఖాజా మొహిద్దిన్, ప్రభుత్వ ఖాజీ అహ్మద్ రజ్వి, ముస్లిం నాయకులు బుడేమియా, సీటీవో బాబు, మత గురువు సాదిక్ రజా తోసిఫ్ రజా, ముస్లిం సంఘాల నాయ కులు, మైనార్టీ సంఘాల ప్రతినిధులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫారూఖ్ ఘాబ్లీపై మండిపడ్డ మైనార్టీ నాయకులు

**విజయవాడ– సూర్య వాస్తవం, సెప్టెంబర్ 5 :** నందిగామ పట్టణంలో ముస్లిం సోదరులు పవిత్ర మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను జస్నే -ఈద్- మీలాద్ ఉన్ -నభి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మైనార్టీ నాయకులు ఇమామ్ జానీ మాట్లాడుతూ ముస్లిం సోదరులు సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇమామ్ జానీ తన కార్యాలయం నుండి మీడియాతో మాట్లాడుతూ ఈ సందర్భంగా పెద్ద మసీదులో వచ్చిన ఫారూక్ ఘాబ్లీ పై విరుచుకుపడ్డారు. ఘాబ్లి తెలుగుదేశం నాయకుడు చెప్పుకుంటూ నందిగామ వచ్చి రకరకాలుగా మతసామరస్యాల గురించి మాట్లాడారని నందిగామలో మతసామరస్యానికి వచ్చిన ఇబ్బంది ఏమీ లేదని దాని గురించి ఎటువంటి కామెంట్ చేయాల్సిన అవసరం లేదన్నారు నందిగామ టౌన్ తెలుగుదేశం పార్టీ నుండి మిమ్మల్ని నేను ప్రశ్నిస్తున్నాను. మీరు వ్యక్తిగతంగా వచ్చారా పార్టీ తరపున వచ్చారా తెలుగుదేశం పార్టీ నుండి



వచ్చేనట్లయితే ఇక్కడ నందిగామ తెలుగుదేశం పార్టీ వాళ్లకి తెలియాల్సిన అవసరం ఉంది ప్రోటోకాల్ పాటించాల్సిన బాధ్యత ఉంది మీరు బాధ్యతల్ని మరిచి ప్రవర్తించారని గుర్తు చేస్తున్నాను. మీరు ఏ పార్టీ నుండి వచ్చారో చెప్పాల్సిన బాధ్యత మీపై ఉంది అని పేర్కొన్నారు. మీరు వచ్చినా మాకు ఎటువంటి ఇబ్బంది లేదు కానీ తెలుగుదేశం పార్టీకి ఓటు వేయొద్దని ఇంటింటికి తిరిగి ప్రచారం చేసిన వ్యక్తుల దగ్గరికి మీరు వెళ్లారని అది మీరు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.నందిగామ రాజకీయాల గురించి నీకు తెలియకపోతే తెలుసుకోవాల న్నారు. మిలాథ్ ఉన్ నభి కార్యక్రమంపై మీద మీకు అంత అభిమానం ఉండట్లయితే మీ విజయవాడలో మీ లబ్బీపేట లో చేసుకోండి మీరు నందిగామ వచ్చేముందు తెలుగుదేశం పార్టీగా వచ్చినట్లయితే మా ప్రోటోకాల్ ని పాటించాల్సిందే మీరు వ్యక్తిగతంగా వస్తే మా పార్టీ నాయకుల పేర్లు వాడారు ఎందుకని హెచ్చరించారు.


ఇకనుండి వచ్చేటప్పుడు నందిగామ పరిస్థితులు స్థితిగతులు తెలుసుకోవాల్సిన బాధ్యత నీపై ఉందని గుర్తు చేశారు.ఈ విషయంపై హై కమాండ్ తెలియజేస్తామని, వ్యక్తిగతంగా వస్తే వ్యక్తిగతంగా ఉండాలని అనవసరమైన విషయాలు మాట్లాడి వెళ్తే పార్టీ నిర్ణయాలు వేరే విధంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇమామ్ జానీ, అసీం భాష, ఇమామ్ భాయ్ రబ్బాని, తదితరులు పాల్గొన్నారు.

## మిలాద్ ఉన్ నబీ

# ఊరేగింపులో పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్

**విజయవాడ– సూర్య వాస్తవం, సెప్టెంబర్ 5:** చెడుని విడనాడి మనిషి సన్మార్గంలో నడిపించిన మహమ్మద్ ప్రవక్త బోధనలు ఆచరణ యోగ్యం.. ప్రపంచంలో శాంతి పూర్వక మానవ సమాజాన్ని నెలకొల్పేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన కారణజన్ముడు మహమ్మద్ ప్రవక్త...ఆయన జీవితం స్వరమానవాళి ఆదర్శమని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు పురస్కరించుకొని విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో శుక్రవారం మిలాన్ ఉన్ నబీ వేడుకల సందర్భంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో పాల్గొ నేందుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కి మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లాహ్ ముస్లిం మత పెద్దలు స్వాగతం పలికారు. అనంతరం ముస్లిం సంప్రదాయ పద్దతిలో సన్మానించారు. ఇక ఊరేగింపు కార్యక్రమం పంజా సెంటర్ నుంచి కాళేశ్వరరావు మార్కెట్ సమీపంలోని మసీద్ వరకుసాగింది.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ముస్లిం ప్రజలందరికీ మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడ ప్రజలందరూ కుల మతాలకు అతీతంగా మతసామరస్యం పాటిస్తూ అన్ని పండగలు చాలా





ఘనంగా నిర్వహిం చుకు ంటారు. ఇలాంటి ర్యాలీలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, ప్రజల మధ్య సోదర భావం, మతసామరస్యం పెంపొందించటానికి ఇలాంటి ఊరేగింపు కార్యక్రమాలు దోహద పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫైజాన్, షా జహూర్ ముసాఫర్ ఖానా కళ్యాణ మండపం కమిటీ ప్రెసిడెంట్ సయ్యద్ సలీమ్, వైస్ ప్రెసిడెంట్ షేక్ ఖాజా, సక్రటరీ షేక్ అమానుల్లా, గొల్లపూడి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాలా మాధవ, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఆర్.మాధవ, డివిజన్ అధ్యక్షులు గంగాధర రెడ్డి, కుంచం దుర్గారావు, ఈగల సాంబ, అమర మురళీ, జాహీద్, టిడిపి నాయకులు అన్సార్, గౌస్ బాషా, రహీమ్, పీతా బుజ్జి, తాజుద్దీన్, అలీలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు






**పామిడి –సూర్య వాస్తవం, సెప్టెంబర్ 5:** పామిడి శ్రీ చైతన్య స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో భాగంగా పాఠశాల సీఈఓ సంతోష్ రెడ్డి మాట్లాడుతూ... ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన మహోన్నతుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ భారతదేశానికి మొదటి ఉపరాష్ట్రపతి గాను రెండవ రాష్ట్రపతిగా భారతీయ రాజకీ యవేత్త తత్వవేత్త, రాజనీతిజ్ఞుడు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయానికి, ఆంధ్ర విశ్వ విద్యాలయానికి వైస్ ఛాన్సలర్ సేవలందించారు. 1954లో మానవ సమాజానికి సర్వేపల్లి రాధాకృష్ణన్,చేసిన కృషికి భారతదేశంలోని అత్యంత ప్రతిష్టా త్మకమైన భారతరత్న బిరుదును పొందిన విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని విద్యార్థులకు తెలియజేశారు.నేటి బాలలే రేపటి పౌరులు కనుక ప్రతి విద్యార్థి జీవితం వికసించిన పుష్పం వంటిదని బాల్యంలో సమయం వృధా చేయకుండా లక్ష్య సాధన తోనే శ్రమిస్తూ ప్రగతికి బాటలు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ వారే అనుభవాలను మాటలు, కవితలు విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయుల చేత కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రిన్సిపాల్‌గా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం, సెప్టెంబర్ 5:** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినంను పురస్కరించుకొని అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్, రాష్ట్ర రోడ్డు రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి డీఈవో సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా శుక్రవారం రెడ్డిపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రమేష్ ఉత్తమ ప్రిన్సిపల్ మెమెంటు వినతి పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరాల రమేష్ చిన్నమండెం ఏపీ మోడల్ స్కూలులో ప్రిన్సిపాల్ గా పనిచేసి ఉత్తమ ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దడంతోపాటు పాఠశాల అభివృద్ధికి ఎంతో తోడ్పడ్డారని ఆయన అన్నారు. లక్కిరెడ్డిపల్లి ఏపీ మోడల్ స్కూల్లో ఇప్పటికీ పాఠశాల అభివృద్ధికి ఎంతో తోడ్పడుతున్నారని మంత్రి కొనియాడారు. ఈ కార్యక్రమంలో నేషనల్ టీచర్స్ అసోసియేషన్ శ్రీనివాస్ రాజు పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు సూర్యుడు నాయక్ ఆపస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నరసింహులు తదితరులు పాల్గొన్నారు

# రాధాకృష్ణన్ 137వ జయంతి, మదర్ థెరిసా 28వ వర్ధంతి



**గుత్తి – సూర్య వాస్తవం, సెప్టెంబర్ 5:** గుత్తి పట్టణంలోని ఫుట్బాల్ గ్రౌండ్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పె న్షనర్ల భవనంలో పెన్షనర్స్ అసో సియేషన్ ప్రె సిడెంట్ అబూబాకర్,కోశాధికారి జెన్నే కుల్లాయి బాబు ఆధ్వర్యంలో రాధా కృష్ణన్ 13 7వ జయంతి, మదర్ థెరిసా28వ వర్ధంతి కార్యక్రమం ఘనంగాని ర్వహించారు. ఈ కార్యక్ర మంలో ముందుగా రాధాకృష్ణన్ 137వ జయంతి, మదర్ థెరిసా 28వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు. ముందుగా రాధా కృష్ణన్ చిత్ర పటానికి, మదర్ థెరిసా చిత్రపటానికి అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, కోశాధికారి జెన్నే కు ల్లాయిబాబు పూల మాల వేసి ని వాళులర్పించారు. వక్తలు మాట్లా డుతూ మన పురాణాల ప్రకారం గురువు అంటే మనలోని అజ్ఞా నాన్ని తొలగించి జ్ఞానాన్ని అందిం చే వ్యక్తి అని అర్థం.మన జీవితా లను మలచడంలో ఉపాధ్యా యుల పాత్ర ఎంత గొప్పదో చెప్ప డానికి మాటలు చాలావు.భారత దేశంలో ఉపాధ్యాయ దినోత్సవా న్ని సెప్టెంబరు 5న జరుపు కోవ డం వెనుక ఒక గొప్ప కారణం ఉం ది.భారత మాజీ రాష్ట్రపతి,గొప్ప తత్వవేత్త,విద్యా వేత్త,అయిన డా క్టర్.సర్వే పల్లి రాధాకృష్ణ జ్ఞాపకార్థం ఆయన పుట్టినరోజు రోజు ను జాతీయ ఉపాధ్యాయ దినోత్స వంగా పాటిస్తారు.మదర్ థెరిసా కింద పడి ఆమె కాలర్ బోన్ విరిగి పోయింది, నాలుగు నెల ల తర్వాత అమెకు మలేరియా, గుండె వైఫల్యం వచ్చింది.ఆమెకు గుండె శస్త్ర చికిత్స జరిగినప్పటికి ఆరోగ్యం క్షీణీచింది. 13,మార్చి1997న మదర్ థెరిసా మిషనరీస్ ఆఫ్ చారిట అధి పతి పదవికి రాజీనామా చేశారు. ఆమె సెప్టెంబర్ 5న మరణించా రు అని కోశాధికారి జెన్నే కుల్లా యి బాబు తెలిపారు.ఈ కార్యక్ర మంలో ప్రెసిడెంట్ అబూబాక ర్,అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాం బ,సెక్రెటరీ రామ్ మోహన్,కోశా ధికారి జెన్నే కుల్లా యిబాబు,నా రాయణరెడ్డి,విజయలక్ష్మి,లక్ష్మి నారాయణ రెడ్డి,చెన్నారెడ్డి,సు బుర్ మొదలగువారు పాల్గొన్నారు.


PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )